
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 19, ఏప్రిల్ 2025 16 పేజీలు



8వ పేజీలో..

# నల్గొండలో రద్దీ ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు



## వే బ్రిడ్జి తూకాల్లో శఠగోపం

గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం

అన్నమో రామచంద్ర అంటున్న అన్నదాతలు

# నిలువు దోపిడీ

## నిద్రమత్తులో జోగుతున్న తూనికల కొలతల శాఖ

2లో..

అన్నదాతలు నిట్టనిలువునా దోపిడికి గురవుతున్నారు. ఒకవైపు పండించిన పంటలో కాపాడుకోవడానికి కంటి మీద కునుకుపాటు లేకుండా జాగారాలు ఉండి దక్కించుకున్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి మద్దతు ధర లేక ఒకవైపు మధ్య దళారీ వ్యాపారుల తూకాల శఠగోపంతో కర్షకులు నిలువు దోపిడికి గురవుతున్నా యాదాద్రి జిల్లాలో అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు. జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నా వేబ్రిడ్జి క్వాంటాలు అటు తూకంలో శఠగోపం పెడుతూ సమీపంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ రైతులను అందిన కాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వం ఒకవైపు ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తూకాలను వేగవంతంగా చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా క్షేత్రస్థాయిలోని నిర్వహకులు మాత్రం నిర్లక్ష్యదోరణి విడవడం లేదు. ఫలితంగా అడ్డికి పావుశేరు వేబ్రిడ్జి కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది.

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రధానంగా జిల్లా పరిధిలోని మోత్కూరు, మోటకొండూరు, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, వలిగొండ, ఆలేరు, భువనగిరి, తదితర మండలాల పరిధిలో కొంతమంది వేబ్రిడ్జి క్వాంటాల నిర్వహకులు మిల్లర్లతో కుమ్మక్కై ఉండాల్సిన తూకం కన్నా అధిక మొత్తంలో ధాన్యం పెరిగేలా ఎలక్ట్రానిక్ క్వాంటాల్లో పరికరాలను సర్దుబాటు చేసి గత కొంతకాలంగా తూకాల్లో అన్నదాతలకు శఠగోపం పెడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీటిపై కొరడా ఝులిపించాల్సిన తూనికల శాఖ అధికారులు సైతం అక్రమ తూకాలు వేసే వేబ్రిడ్జి క్వాంటాల నిర్వహకులపై కన్నెత్తి చూసే సహాయం చేయకపోతున్న తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మోత్కూరు మండల కేంద్రంలో ఒక వేబ్రిడ్జి కొనుగోలు కేంద్రం నిర్వహకులు ధాన్యాన్ని తూకం వేసే సమయంలో ఉండాల్సిన తూకం కంటే అధికంగా ధాన్యాన్ని తూకం వేసి తక్కువ తూకం పేరుతో వేబిల్లు రసీదు ఇవ్వడంతో బాధిత రైతులు సదరు నిర్వహకుడిని నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక దాటవేసే ధోరణి అవలంభించడంతో బాధిత రైతులు తీవ్రంగా మండిపడ్డారు. వేబ్రిడ్జి క్వాంటాలు నిర్వహించే



# ఉచిత బియ్యంతోనే సరిపెడతారా?

2లో..

బియ్యానికే పరిమితమైన చౌకధరల దుకాణాలు

నాడు అమ్మహస్తం పేరుతో తొమ్మిది రకాల సరుకులిచ్చిన కాంగ్రెస్

పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పేదలపై భారం

నిత్యావసర సరుకులు అందిస్తేనే మేలు

చిట్యాల రూరల్, ప్రభాతవార్త :

పేరుకే అవి చౌకధరల దుకాణాలు. కానీ వాటిలో మాత్రం చౌకగా నిత్యావసర సరుకులు మాత్రం కొన్నేళ్లుగా లభించడం లేదు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు మార్కెట్ లో ఎక్కువ ధరకు లభించే నిత్యావసర సరకులైన పప్పు, ఉప్పు, పసుపు, కారం పొడి, చక్కెర, మంచి నూనె, ఉల్లిగడ్డ, చింతపండు, గోధుమలు రాయితీతో తక్కువ ధరకు అందించడం కోసమే ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాలు నిర్వహిస్తున్నారు. కానీ కొన్నేళ్లుగా బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ నిత్యావసర సరుకులు పంపిణీ చేయకకపోవడంతో పేద, మధ్య తరగతి ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రత్యేక కథనం..

# భూభారతి చట్టం చాలా గొప్పది

వివిధ రకాల భూ సమస్యల పరిష్కారాలకు భూభారతి చట్టం చూపుతుంది

భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

భూభారతి సభ్యులు భూమి సునీల్, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

16వ పేజీలో..

# రేషన్‌కార్డుల కోసం.. ఎదురుచూపులు

ప్రభుత్వ పథకాల వర్తింపునకు రేషన్ కార్డ్ ప్రమాణికం

కొందరు దశాబ్ద కాలంగా నిరీక్షణ

కొన్ని గ్రామాల్లో పంపిణీ చేసినా అమలుకు నోచని వైనం

మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలంటున్న కార్డు హోల్డర్స్

సన్న బియ్యం పొందే అవకాశం కోల్పోతున్న దరఖాస్తుదారులు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)



2లో..

# నిత్యావసర సరుకులు ఇవ్వరా... ఉచిత బియ్యంతోనే సరిపెడతారా ?

(మొదటి పేజీ తరువాయి..)

బియ్యాన్ని అందిస్తున్నారు. మిగతా 9 రకాల నిత్యావసర సరుకుల పంపిణీని ఎత్తేయడంతో బహిరంగ మార్కెట్‌లో సరుకులు కొనలేక సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చక్కెర, పప్పు, నూనె ఇతర సరుకులు కూడా పంపిణీ చేయాలని వినియోగదారులు కోరినా గత ప్రభుత్వం స్పందించలేదు. దీంతో రేషన్ కార్డులు గుర్తింపు కార్డులుగా మాత్రమే ఉపయోగ పడుతున్నాయి. రేషన్ డీలర్లు కూడా తక్కువ కమీషన్ తో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. స్వరాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది ఏర్పాటు కావటంతో నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమ్మ హస్తం పథకం ద్వారా అందించినట్లుగానే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని పేదలు కోరుతున్నారు.

**ఆహార భద్రత చట్టానికి తూట్లు..**

పేదలకు పోషకాలతో నిండిన సరిపడా సమతుల ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకొచ్చారు. వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని కొంత మేర అందిస్తున్న మిగతా వర్గాలకు చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు అందించడం లేదు. ఫలితంగా ఆహార భద్రత చట్టానికి తూట్లు పడుతున్నాయి.

**పెరుగుతున్న ధరలతో అవస్థలు..**

దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న వేలాది కుటుంబాలు ఇప్పటికి రేషన్ బియ్యాన్ని వినియోగించుకుంటున్నారు. మార్కెట్ లో దొడ్డు బియ్యం కిలోకు రూ.20, సన్నరకం రూ.40 నుంచి రూ.80 వరకు ఉంటుంది. బయట బియ్యం ధర ఏటా పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం చౌకధరల దుకాణం ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నా.. నాణ్యత లేకుండా మట్టి, చెత్తచెదారం ఎక్కువగా ఉండటంతో తినడానికి వీలు లేకుండా ఉంటున్నాయి. దీంతో బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఈనేపథ్యంలో ప్రజలు పౌష్టికాహారం తినాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఉగాది పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో అధికారికంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీని అధికారికంగా ప్రారంభించారు. అదేవిధంగా మార్కెట్ లో పప్పులు, నూనె తదితర నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వమే చౌక ధరల దుకాణాల్లో రాయితీపై సరఫరా చేయాలని వినియోగదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**బియ్యం మాత్రమే ఇస్తే సరిపోదు.. : అనుముల అనసూయ, గుండ్రాంపల్లి**

ఉచితంగా బి య్యం ఇవ్వటం మంచిదే కానీ.. బియ్యం మాత్రమే ఇస్తే సరిపోదు. బహిరంగ మార్కెట్ లో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద ప్రజలు కొనలేకపోతున్నారు. రాయితీతో తక్కువ ధరకు చౌకధరల దుకాణం ద్వారా నిత్యావసర సరుకులు ఇస్తే మాలాంటి పేదలకు ఎంతోగానో ఆసరా అవుతుంది.



**నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి : నీరుడు లక్ష్మమ్మ, గుండ్రాంపల్లి**

రేషన్ దుకాణాల ద్వారా తక్కువ ధరకు నిత్యావసర సరుకులు ఇస్తే బాగుంటుంది. మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ. 120, చింతపండు రూ.120, ఉల్లిగడ్డ కిలో రూ. 25, లీటర్ నూనె రూ. 150, కారం కిలో రూ.300, పసుపు కిలో రూ. 250, చక్కెర కిలో రూ. 43 అమ్ముతున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు సరుకులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. అన్ని సరుకులు పేదలకు అందు బాటులో ఉండే విధంగా ధరలను నియంత్రించాలి.





**అమ్మ హస్తం పథకం కొనసాగించాలి : పెండెం సుజాత, ఏపూర్**

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ హస్తం పథకం లో భాగంగా తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ పథకాన్ని నిర్వీర్యం చేసి బియ్యం తప్ప మిగతా అన్ని సరుకులను నిలిపివేసింది. స్వరాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో అమ్మహస్తం పథకాన్ని పునరుద్ధరించి పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేసి ఆదుకోవాలి.

# నిలువు దోపిడి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వాహకుల్లో కొంతమంది తూకాల్లో శఠగోపం పెడుతూ అందిన కాడికి దోచుకుంటూ తూనికల కొలతల శాఖ అధికారులు తమ వైపు రాకుండా ముందస్తుగానే భారీ ఎత్తున చేతులు తడుపుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఒకవైపు పండించిన పంటను తూకాలు వేసుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నా కనికరం చూపే నాధుడే కరువు అవ్వడంతో విసిగి వేసారిన కొంతమంది రైతులు వేబ్రిడ్జి క్వాంటాలకు సమీపంలోనే దర్జాగా కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ మద్దతు ధరలో నిలువు దోపిడికి గురవుతున్నా ధాన్యాన్ని కర్షకులు అమ్ముకోక తప్పడం లేదు. ఇంత నిలువు దోపిడికి గురవుతున్న సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించలేకపోతున్న తీరు పట్ల వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యాదాద్రి భువనగిరి జిల్లాలో వేబ్రిడ్జి కేంద్రాల నిర్వాహకుల వద్ద ఒకవైపు తూకంలో, మరోవైపు మద్దతు ధర కల్పించడంలో అందిన కాడికి దోచుకుంటూ అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్న అక్రమార్కులపై ఏ మేరకు కొరడ ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ప్రభుత్వ పథకాలను పొందాలంటే రేషన్ కార్డు ప్రమాణికంగా మారింది. దశాబ్ద కాలంగా ఎంతోమంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. కార్డులు లేకపోవడంతో నష్టపోతున్నారు. సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారంతా రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కొంతకాలంగా ఎదురుచూపులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో కొందరికి కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేసినప్పటికీ బియ్యం మాత్రం అందడం లేదు. యాక్టివేషన్ చేయడంలో ఆలస్యం జరిగిన నేపథ్యంలో పంపిణీ చేసిన కార్డులతో ప్రయోజనం లేకుండా పోతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి నుండే రేషన్ బియ్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన ప్పటికీ నేటికీ అమలు జరగడం లేదని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 30న ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పథకాన్ని సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ ఒకటి నుంచి అన్ని గ్రామాల్లోని చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. కానీ కొత్తగా రేషన్ కార్డులు తీసుకున్న వారు మాత్రం సన్నబియ్యాన్ని పొందలేకపోయారు. దీనికి తోడు రేషన్ కార్డులలో మార్పుల చేర్పులు కూడా అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్పులు చేర్పులకు అవకాశం ఇస్తే ప్రయోజనం కలుగుతుంది అంటున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని దశలవారీగా అర్హులందరికీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. కానీ ప్రక్రియ నిర్వహణలో ఆలస్యం జరుగుతుంది. దీంతో ఎంతోమంది అర్హత ఉండి కూడా ప్రభుత్వ పథకాలకు సన్నబియ్యానికి దూరం అవుతు న్నారు. సూర్యాపేట జిల్లాలో 3,24,158 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రజా పాలనలో కొత్తగా 1,03,798 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో 23 మండలాలు ఉండగా 23 గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులు 2,350 మందికి రేషన్ కార్డులు అందించారు. ఫిబ్రవరి నుండే రేషన్ అందుతుందని చెప్పిన ప్పటికీ నేటికీ అమలు జరగడం లేదంటున్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు 1,03, 798 పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వము 6 గ్యారంటీల అమల్లో భాగంగా దరఖాస్తులను స్వీకరించగా రేషన్ కార్డుల నిమిత్తం మాత్రం ఎలాంటి దరఖాస్తులు తీసుకోలేదు. గత పది సంవత్సరాల కాలంలో వివిధ సందర్భాల్లో అందించిన వినతులనే పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. జిల్లాలో నూతన రేషన్ కార్డుల కోసం ఆన్లైన్లో 28 వేల దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. మార్పుల చేర్పుల నిమిత్తము 52 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా ఈ ఏడాది జనవరి 26న ఇందిరమ్మ గృహాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు రైతు భరోసా పథకాల అమలుకు గ్రామ సభలు నిర్వహించగా జాబితాలో తమ పేరు లేదని మరో23,798 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో దరఖాస్తుల పెండింగ్ సంఖ్య లక్ష ఫైలులకు కు చేరింది. సూర్యాపేట జిల్లాలో 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు 31 మండలాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు 17 మండలాలు ఉండగా ఆయా జిల్లాల్లో మొదటి విడతగా పలు గ్రామాలను ఎంపిక చేసి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేశారు. వెంటనే దరఖాస్తుదారుల ఇబ్బందులను గుర్తించి కొత్తగా రేషన్ కార్డులను మంజూరు చేసి ప్రభుత్వ పథకాలు వర్తించేలా సన్నబియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. రేషన్ కార్డుల ప్రాధాన్యత పెరగడంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తు న్నారు. దారిద్ర రేఖకు దిగువన 40 శాతం వరకు ప్రజలు ఉండడంతో రేషన్ కార్డుల అవసరము పెరిగింది. ప్రభుత్వం కూడా ప్రజల ఇబ్బందులను గుర్తించి అర్హులం దరికీ కార్డులు అందిస్తామని ప్రకటించినప్పటికీ అమల్లో ఆలస్యం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించగా గోడౌన్స్ నుండి చౌకధర దుకాణాలకు సరఫరా చేస్తున్నా బస్తాల్లో తూకంపరంగా కొంతమేరకు తేడా వస్తుందని పలువురు డీలర్లు అంటున్నారు. మే మాసం నుండి సదరు సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలంటున్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా డిజిటల్ పద్ధతిలో అందజేస్తామని ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణ లభించిన నేపథ్యంలో రేషన్ కార్డులను పంపిణీ చేస్తే దరఖాస్తుదారులు సంతోష పడడంతో పాటు ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరగనుంది. ఎక్కువమంది రేషన్ షాపుల నుండి పొందిన సన్నబియ్యాన్ని వండుకొని తింటున్న నేపథ్యంలో బయట షాపుల్లో కిలో బియ్యం 60 నుంచి 70 రూపాయలు చెల్లించి కొనుగోలు చేసుకునే బాధ తప్పింది. ధర కూడా కిలోకు 15 నుంచి 20 రూపాయలు తగ్గింది. ఏది ఏమైనా సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తే ప్రజల నుంచి ప్రభుత్వానికి మరింత ఆదరణ లభిస్తుంది.

# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



రబీ సీజన్‌లో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తు రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్నా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికంగా అవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన సరుకుకు మద్దతు ధర ఉంటుందన్నారు. విక్రయ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. సరుకులు విక్రయించిన వెంటనే అకౌంట్‌లో డబ్బులు పడేవిధంగా చేయాలన్నారు. ఏ గ్రేడ్‌కు రూ.2320, బిగ్రేడింగ్‌కు 2300 మద్దతు ధర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, సొసైటి చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్యాయి శ్రీనివాస్, జిల్లా సహాయ సహకార అధికారి నీరజ, నోడల్ అధికారి విజయభాస్కర్, ఈసీవో కిష్టయ్య, సివిల్‌సప్లై డీఎం సంధ్యారాణి, ఏడిఏ దామోదర్‌రెడ్డి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఏవో మాధవి, ఏఈవో వైజయంతి, వైస్ చైర్మన్ సింగతి కార్తిక్, డైరెక్టర్ బోనగిని రాణిగణేష్, సీఈవో బిక్షపతి, సిబ్బంది వెంకటేశ్వర్లు, రాజు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, డైరెక్టర్లు దంజ్యానాయక్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల ధాన్యం ను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

పెద్దవూర ఏప్రిల్ 18 ప్రభాతవార్త

అన్ని రకాల ధాన్యమును ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఏరుకొండ నరసింహా అన్నారు. శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నరసింహా ఆధ్వర్యంలో పెద్దవూర సబ్ వ్యవసాయ మార్కెట్ ముందు నాగార్జున సాగర్ టు హైదరాబాద్ హై రైతు ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 33 రకాల సన్నధాన్యం దొడ్డ ధాన్యం కొనాలని సన్న రకపు ధాన్యానికి1 క్వింటాలకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు తేమ తాలు పేరుతో మిల్లర్లు ఒక క్వింటాలుకు నాలుగు నుండి ఐదు కేజీలు తరుగు తీయడం వలన ధర్నా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటుంది క్వింటాలకు 5 నుండి నాలుగు కేజీలు తరువు తీయడం రైతులను నిండా ముంచడం ఇదేనా కాంగ్రెస్ రైతు ప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటే రైతులను బాధపెట్టడమేనా ఇప్పటికైనా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులపై చర్యలు తీసుకొని రైతులను బాధ పెట్టకుండా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఏరుకొండ పద్మ, రైతులు మంచి కంటి వెంకట్ రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాసరెడ్డి, వంగాల లింగారెడ్డి, చిట్టి మల్ల శ్రీరాములు, పుట్టా వేణు, కంచర్ల సరోజినమ్మ, తరి గిరి, చిట్టి మల్ల వెంకటయ్య, మంచి కంటి సాయిరెడ్డి, మాతంగి అశోక్, చిట్టిమల్ల పార్వతమ్మ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# ఈనెల 21న జరిగే సభను విజయవంతం చేయాలి

పెద్దవూర, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా.నాగార్జున సాగర్ నియోజకవర్గం లో పెద్దవూర మండలంలో.. మన ఆత్మ గౌరవం కోసం మనం ఎత్తుకున్న జెండా.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.. తెలంగాణ అమరవీరుల ఆశయం సాధన కోసం చేస్తున్న పోరు టి యు ఎఫ్ .ఫ్లెనరి పోస్టర్ ను శుక్రవారం ఆవిష్క ణ. చేశారు. ఈ కార్యక్రమనికి.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపు మేరకు నాగార్జున సాగర్ నియోజకవర్గం అధ్యక్షులు తెలంగాణ సత్యం మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ . అది ఉద్యమకార్లకు ఇస్తా అని చెప్పడం జరిగింది.వాటి తక్షణమే అమలు జరిగేలా చూడాలి అని డిమాండ్ చేస్తున్నాం. టి యు జిల్లా కళాకారులఫోరం... రామవత్. నగేష్., టి యు ఎఫ్ మండలం కళాకారులఫోరం.. కుక్కముడి ముత్యాలు, ఫోరం మండలం అధ్యక్షులు. దుబ్బ రమేష్, మండలం నాయకులు.. రామావత్ రవి కుమార్, తరి. రామకృష్ణ పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు మహోత్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 18



గుడ్ ఫ్రైడేను పురస్కరిం చుకొని స్థానిక నందికొండ మున్సిపాలిటీలోని సెయింట్ జోసెఫ్ దేవాలయంలో శుక్రవారం క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వ హించారు.మొదట దేవాలయ ముఖ ద్వారం వద్ద నుంచి క్రీస్తు సిలువను మోసుకుని పోయినపుడు!! అతను అనుభవించిన ఆయా శ్రమలను మననం చేసుకుంటూ!! భక్తి కృతజ్ఞతలతో!! ధ్యానం చేసుకుంటూ 14 స్థలాల సిలువ మార్గాన్ని నిర్వహించారు!! తరువాత పారిష్ ప్రీస్ట్ ఫాదర్ సగల జయరాజు మాట్లాడుతూ జీసెస్ మహోత్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని, సాటి వారిపై ప్రేమ, అవధుల్లేని త్యాగం ఇదే జీసెస్ మానవాళికి ఇచ్చిన సందేశమని, ఏసుక్రీస్తు శిలువపై ప్రాణాలను అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రెసిడెంట్ అంతయ్య, కార్యదర్శి ఫ్రాన్సిస్, సంఘ పెద్దలు, బొంత అంతోని, మల్లికార్జున, రమేష్ సిస్టర్ లు లలిత, మత్తినా, క్లారా పాల్గొన్నారు.

# రేణికుంట లో పిడుగుపాటుకు 50కి పైగా గొర్రెలు మృతి

## రూ. 4 లక్షల పైగా ఆస్తి నష్టం







**రాజాపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** రాజపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన రైతు బండి మల్లయ్య కు సంబంధించిన గొర్రెలు మేకలు సుమారు 50 కి పైగా శుక్రవారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందాయి. ఎప్పటిలాగే ఇంటి వద్ద ఉన్న కొట్టం నుండి బహిరంగ ప్రదేశానికి మేత కోసం జీవాలను వెంట తీసుకెళ్లిన బండి మల్లయ్య తిరిగి సాయంత్రం ఇంటి వైపుకు వస్తున్న సమయంలో అకస్మాత్తుగా వర్షం రావడంతో జీవాలన్నీ ఒక చెట్టు కిందికి పరిగెత్తాయి. అదే సమయంలో పిడుగు పడడంతో రైతు బండి మల్లయ్య కు సంబంధించిన 80 కి పైగా జీవాలలో 50 కి పైగా అక్కడి కక్కడే మృతి చెందాయి. మిగిలిన జీవాలు కానరాకుంట పరిగెత్తాయి. అదే సమయంలో సమీప చెట్టు కింద నిలబడి ఉన్న రైతు మల్లయ్య కండ్ల ముందే ఈ ఘోరం జరిగిపోయింది. కాగా రైతు మల్లయ్య ఈ ప్రమాదం నుండి అదృష్టవశాత్తు తప్పించుకున్నారు. సుమారు నాలుగు లక్షల రూపాయలకు పైగా విలువైన జీవాలు ప్రకృతి కన్నెర్రకు బలి కావడంతో మల్లయ్య కుటుంబం లబోదిబోమంటూ రోధిస్తున్నారు. ఈ సంఘటన చూసిన, తెలిసిన వారందరూ ఆశ్చర్యానికి గురవుతూ రైతు మల్లయ్య దైన్య పరిస్థితి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వము ఆదుకోవాలని కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మోటకొండూర్ ఎప్రిల్ 18 ప్రభాతవార్త



టాటా ఏసీ కి టూ వీలర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు ఆయన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే పల్లె సోమేశ్వర్ తండ్రి బుచ్చయ్య టీ ఎస్ 30 సి 1675 గ్లామర్ పై మోటకొండూర్ నుండి వర్టూరుకు వెళ్లే దారిలో ఎదురుగా వస్తున్న టి జీ టి 3829 టాటా ఏసీ ని ఢీ కొనడంతో సోమేశ్వర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే 108 అంబులెన్స్ లో దగ్గర్లో ఉన్న మోటకొండూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడనుండి గాంధీ హాస్పిటల్ కు తరలించారు అక్కడ చికిత్స పొందుతున్నట్లు ఎస్సై నాగుల ఉపేందర్ తెలిపారు దీనిపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# ఉరివేసుకొని యువకుడు మృతి

నాంపల్లి,18ఏప్రిల్,ప్రభాతవార్త:

అనుమానాస్పదంగా చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం కేతేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామస్తులు,సిఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం,వెంకటంపేట గ్రామానికి చెందిన సందె హనుమంతు(25) నాంపల్లి మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఒక వ్యవసాయ పొలంలో అనుమానాస్పదంగా ఉరి వేసుకుని మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుడి తండ్రి మారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ ఆవు దూడ మృతి

చందంపేట ప్రభాత వార్త 19



నల్లగొండ జిల్లా చందంపేట మండలం తెల్ దేవరపల్లి గ్రామంలో వాంకునవత్ నరేందర్... ఆవు దూడ మోత్య తండా వ్యవసాయ పొలంలో ఏర్పాటుచేసిన ఇన్స్టావత్ లచ్చయ్య ఉన్న విద్యుత్ టాన్స్ ఫార్మర్ ఎత్తు తక్కువ ఉండడంతో విద్యుత్ వైర్లు తాకటంతో విద్యుత్ షాక్ రావటంతో అక్కడికక్కడే ఆవు దూడ మృతి చెందింది చోటు చేసుకుంది చెందినది. గమనించిన వ్యవసాయ రైతులు అధికారులు తెలియచేశారు . పంచనామ నిర్వహించారు. అనంతరం రైతు వారి వ్యవసాయ ఆవుదుడను తీసుకువెళ్లాడు . వాంకునావత్ పద్మ భర్త నరేందర్ ఆవు దూడ ఆస్తి నష్టం 35000 ఉండవచ్చని వారు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని రైతు కోరారు

# వాటర్ సంపులో పడి బాబు మృతి

తిరుమలగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త.

మున్సిపాలిటీ కేంద్రంలోని బాలిపురం గ్రామంలో శుక్రవారం ఉదయము నీటి సంపులో పడి నక్కల ప్రశాంత్ అనే బాబు నీటి సంపులో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. వివరాల్లోకెళితే పోలీసులు వారి తల్లిదండ్రులు చెప్పిన వివరాల ప్రకారం. వెంకన్న నాగలక్ష్మి మ్మ కుమారుడు సుమారు 06 సంవత్సరాలు వయస్సు గల ఆదిత్య ఇంటి వద్ద ఉండి, నాగలక్ష్మి మ్మ ఇంటి ముందు వాటర్ సంపు వద్ద పని చేస్తుండగా, ఆమె కుమారుడు ఆదిత్య ఆడుకుంటూ ప్రమాదవశాస్తూ నీటి సంపులో పడిపోయినాడు, కొద్ది సేపటి తరువాత తల్లి గుర్తించి బాబుని వెంటనే నీటి సంపులో నుండి బయటకి తీసి చికిత్స నిమిత్తం సూర్యాపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చనిపోయినాడు. వారు చెప్పారని పోలీసులు తెలిపారు అతని తండ్రి నక్క ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినాము. దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు.

# పుస్తెలతాడు చోరీ.

తిరుమలగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని అనంతరం గ్రామం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన ములుగురి సుశీల భర్త చంద్రయ్య అను మహిళ తన తల్లిగారి గ్రామమైన అనంతారం గ్రామానికి వెళుతుండగా అనంతారం స్టేజి వద్ద ఆటో దిగి ఒంటరిగా నడుచుకుంటూ శీల ఆగయ్య పత్తి చేను వద్దకు వెళ్ళేసరికి, అదే సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వెనుక నుండి ఆమె దగ్గరకు వచ్చి ఆమె యొక్క మెడలో ఉన్న సుమారు 03 తులాల పూస్తేల త్రాడు మరియు తులం నల్లపూసల గొలుసు లాక్కొని పారిపోయినారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము, ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ట్రాక్టర్ పల్టీ రైతు దుర్మరణం

గుండాల ,ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



ట్రాక్టర్ పల్టీ కొట్టి ఒక రైతు దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బండ కొత్తపెల్లి గ్రామానికి చెందిన గంగాపురం రామకృష్ణ అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం నుంచి వరి పంటను కోసుకొని సమీపంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రానికి చేర్చే ప్రయత్నం చేశారు .ధాన్యం పోసిన తర్వాత తిరిగి ఇంటికి వచ్చే సందర్భంలో కొనుగోలు కేంద్రంలోని అదుపు తప్పి ట్రాక్టర్ పల్టీ కొట్టింది. దీంతో రైతు రామకృష్ణ వెనక టైర్ల కింద పడి అక్కడికక్కడే చనిపోయాడు .మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .శవాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు

# పూలే సినిమాను యధావిధిగా సెన్సార్ బోర్డు విడుదల చేయాలి

*కోదాడ, ఏప్రిల్18,(ప్రభాతవార్త) :*
మూడు వేల ఏళ్ళ కుల వ్యవస్థ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మా పూలే సినిమాను ఎటువంటి సెన్సార్ లేకుండా యధాతధంగా విడుదల చేయాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు. సంస్థ బాధ్యులు వందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. గురువారం స్థానిక బస్టాండ్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం వారు మాట్లాడారు.. బ్రాహ్మణ ఫెడరేషన్ ఈ సినిమాను నిలిపివేయాలని ఫిర్యాదు చేసిందని ,అయితే చారిత్రక వాస్తవాల ఆధారంగానే ఈ సినిమాను



నిర్మించారని మూడు వేల ఏళ్ల పాటు శూద్రులు చండాలురు అనే పేర్లు తగిలించి బానిసలుగా చూసిన అమానుష కుల వ్యవస్థ ఈ దేశంలో రాజ్యమేలుందని, తమ స్వార్థం కోసం మతాన్ని సమాజాన్ని భ్రష్టు పట్టించిన మనువాదుల దౌర్జన్యాలను ఒంటరిగా ఎదిరించిన వ్యక్తి పూలే అని బ్రాహ్మణుడైన దర్శకుడు అనంత్ మహదేవన్ స్పష్టం చేశారన్నారు. పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే దళితుల విద్య కోసం ఎన్నో అవమానాలను భరించి అవిశ్రాంత కృషి చేశారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడు పూలే సినిమాను ఎటువంటి సెన్సార్ లేకుండా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక బాధ్యులు ముత్తవరపు రామారావు, వంది తిరుపతయ్య, రామ నరసయ్య, బడుగుల సైదులు, భిక్షం, హరి కిషన్ రావు, నరసింహారావు, ఉదయగిరి, పట్టాభి రెడ్డి, నరేష్, మురళి, రాధాకృష్ణమూర్తి, గోపాల్, బాబు, పాల్గొన్నారు.




## చిట్టెమ్మ మృతి పార్టీకి తీరని లోటు



*నడిగూడెం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త*
నడిగూడెం మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ వార్డ్ సభ్యురాలు వేపూరి చిట్టెమ్మ మృతి బాధాకరమని కోదాడ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దేవరపల్లి మల్లీశ్వరి అన్నారు .శుక్రవారం చిట్టెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి ఆమె మాట్లాడారు. మాజీ వార్డ్ నెంబర్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలుగా మండల మహిళా అధ్యక్షురాలుగా క్రమశిక్షణ కార్యకర్తగా నీతి నిజాయితీగా పార్టీ బలోపేతం కోసం అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి గ్రామంలో మండల లో పార్టీ జెండాను వదలకుండా చివరి శ్వాస వరకు పార్టీని నమ్ముకున్న నిజమైన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు .చిట్టెమ్మ ఆత్మ శాంతి చేకూరాలని ఆమె ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు . అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ రాములు కోదాడ మాజీ కౌన్సిలర్ చంద్రరావు గడ్డం గురువారెడ్డి గోపిరెడ్డి రమణారెడ్డి కమటం తిరపతి రెడ్డి. తబిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్ 18 (ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారుస్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే

*హుజూర్ నగర్ రూరల్ (ప్రభాతవార్త,*



వేపల సింగారంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, ఫాదర్ ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో పల్లె శ్రీధర్ రెడ్డి క్రీస్తు వేషాధనలో శిలువ మోస్తూ యేసు క్రీస్తు మానవాళి పాప ప్రక్షాళనకై సిలువతో రక్తం చిందించిన ఘటనను వేషధారణలతో ప్రదర్శించి అలరించారు, నిజమైన ఏసుక్రీస్తును పోలీ ఉండే విధంగా శిలువ మోస్తూ చేపట్టిన

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

*నడిగూడెం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు నిర్వహించారు. చర్చిలను ఆకర్షణీయంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ప్రపంచ మానవాళి శ్రేయస్ కోసమే ఏసుక్రీస్తు సిలువపై మరణం పొందాడని అన్నారు. ప్రజలంతా ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి ఉండాలని ఏసుప్రభు కాంక్షి ంచినట్లు పేర్కొన్నారు. సిలువపై మరణం పొంది ప్రజలను పాపముల నుండి విముక్తులను చేశారన్నారు. చర్చిల్లో నిర్వహించిన ప్రాంతంలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువు ప్రజా ప్రతినిధులు క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

## పెనుయేలు చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



*మునగాల ఏప్రిల్ 18 (ప్రభాతవార్త*
మండల పరిధిలోని బరాఖత్ గూడెం, మునగాల మండల కేంద్రంలోని పెనుయేలు వర్షిప్ సెంటర్ లలో ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత గుడ్ ఫ్రైడే సంకీర్తనలు ఆలపించారు. గుడ్ ఫ్రైడేను ఉద్దేశించి పెనుయేలు సంస్థ అధ్యక్షులు పాస్టర్ జె జె సామ్యూల్ సన్ మాట్లాడుతూ, ప్రపంచ మానవాళి కోసం తన ప్రాణం పణంగా పెట్టి ఏసుక్రీస్తు శిలువపై మరణం పొందాడని అన్నారు. ఏసు బైబిల్ బోధన మానవాళికి మార్గమని అన్నారు. తాను వలే పొరుగు వారిని ప్రేమించే విధంగా ఉండాలన్నారు. మండలంలోని అన్ని పెనుయేలు సంఘాలలో గుడ్ ఫ్రైడే ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవి, భారతమ్మ, సువార్తమ్మ, వీరబాబు, మేరీ, మాణిక్యమ్మ, రాజేష్, సరోజని తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు అన్నదానం అభినందనీయం



*మునగాల ఏప్రిల్ 18 (ప్రభాతవార్త*
అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమటి. వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ముకుందాపురం లోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన ఎస్ఐగా హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదానం పండ్లు పంపిణీ చేశారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఆడంబరాలకు పోకుండా నిడారంబ రంగా ఇలా వృద్ధులు అనాధల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవ డం సమాజ సేవ పట్ల వారినిబద్ధత ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేమూరి సత్యనారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయులు పులి. మైసయ్య. పులి నాగమణి.ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నిరసన

*నడిగూడెం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త:*



ఏఐసీసీ నాయకులు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ పై బీజేపీ ప్రభుత్వం ఈడి ముసుగును అడపెట్టుకొని నేషనల్ హెరాల్డ్ కేసు లో వారి పై ఛార్జ్ షీట్ ఫైల్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. బిజెపి ప్రభుత్వ సంస్థలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలపై ఈడి సిబిఐ కేసులను పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందని, కేసులకు భయపడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గడ్డం మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు కాసాని వెంకన్న,చిల్లంచర్ల సత్యనారాయణ, చెన్నూరు లోకేష్, ఎలకా వెంకట్రెడ్డి, ఎలక రాంరెడ్డి, సోమయ్య యాదవ్, కాసాని బిక్షం మైనార్టీ నాయకులు ఖాసిం. సోషల్ మీడియా మండల నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దు



*నడిగూడెం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త:*
రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దని రాశులుగా పోయవద్దని ఎస్ఐ అజయ్ కుమార్ రైతులకు సూచనలు ఇచ్చారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో రహదారులపై పోసిన ధాన్యపురాశులను పరిశీలించిన అనంతరము ఆయన రైతులతో మాట్లాడా రు. రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్లటి టార్పాలిన్ పట్టాలు కప్పి పళ్ళు పెట్టడంతో వాహనదారులకు పట్టాలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నందున రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దని సూచించారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. కల్లాలలో గ్రామ వెలుపల పొలాల్లో ధాన్యాన్ని ఆరబెట్టాలన్నారు.

## మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలన

*మునగాల ఏప్రిల్ 18 (ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇంటి నిర్మాణాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే రూ 5 లక్షలతో పూర్తి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఐదు యూనిట్ల వరకు ఇంటి నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి విడుదలవారీగా 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని చెప్పారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు మునగాల తాసిల్దార్ ఆఫీస్ లో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని వారు కోరారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

## సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*



విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం చైత్ర మాసం కృష్ణపక్షం వసంత ఋతువు పంచమి శుక్రవారం పురస్కరించుకొని కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి వేకువజామున సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించి శ్రీ మహాలక్ష్మి మ్మ అమ్మ వారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి భాగంగా వేద మంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలలతో, శోభాయమానంగా అలంకరించి వేయి నామాల సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించి, మృగశిర నక్షత్రం పురస్కరించుకొని పద్మావతి అమ్మవారికి నవకలుశ పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణ ాలు,పుష్పమాలలతో అలంకరించి స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయ ుకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతా లాపనలతో స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవ చేశారు. దేదీ ప్యమానంగా వెలుగుతున్న సహ స్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో విశేష కుంకుమార్చన సేవ చేశారు. శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

# మద్యం మత్తులో యువత బ్రతుకు చిత్తు

## డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్


## యువకులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:-*



డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి మత్తులో యువత బ్రతుకు చిత్తు చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు,డివైఎఫ్ఐ చేపట్టిన సైకిల్ యాత్రలో భాగంగా పోచంపల్లి పట్టణ కేంద్రంలో జరిగిన సభకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..... యువత డ్రగ్స్ గంజాయి తీసుకోవడానికి అలవాటు పడి వారి జీవితాలను వారే చేతులారా ఆగం చేసుకుంటున్నారని కేంద్రంలో రాష్ట్రంలో అధికారం ఉన్నటువంటి ప్రభుత్వాలు యువకులకు సరైన ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాయని ఉద్యోగం చేసేందుకు అవకాశం లేని సమయంలో విచ్చలవిడిగా తిరుగుతూ డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో ఉన్న యువకులకు ఉద్యోగాలు కల్పిస్తే వారు ఉద్యోగం చేసుకుంటూ జీవించడం చాయిస్తారని అలాంటి సందర్భంలో ఇతర వ్యసనాలకు పాల్పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని మొత్తం ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే ఈ రోజు మారుమూల గ్రామాల వరకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ లాంటివి చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు డ్రగ్స్ గంజాయి తీసుకోవడం వల్ల శరీరంలోని ఉన్ననాడు మొత్తం మొద్దు వారి మెదడులలో ఆలోచన విధానం లేకుండా అయ్యే అవకాశం ఉంది వారు విచక్షణ రహితంగా వ్యవహరించి వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండా ప్రవర్తిస్తుంటారని దానివల్ల కుటుంబంలో ఉన్న వ్యక్తుల మీద కూడా దాడి చేసినందుకు వెనుకడుగు వేయరని దానివల్ల డ్రగ్స్ గంజాయి తీసుకునే వ్యక్తితో పాటు తన కుటుంబాన్ని కూడా అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసి వారి ప్రాణాలను పైసల కోసం ఫలంగా పెట్టి వారి వ్యసనాలను తీర్చుకుంటారని రాష్ట్రంలో చూసుకున్నట్లయితే ఎక్కడపడితే అక్కడ గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడం వల్ల యువత మొత్తం వాటిని సేవించి మత్తులో ఎవరి మీద దాడి చేస్తున్నారో తెలియని స్థితిలో ఈరోజు గంజాయి డ్రగ్స్ తీసుకునే యువత వ్యవహరిస్తున్నారని డబ్బుల కోసం ఇంట్లో దాడులు చేసి మరి డబ్బులను తీసుకువెళ్లి ఇలాంటి వ్యసనాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ మధ్యకాలంలో ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా పెరిగిందని దానివల్ల అనేకమంది యువకులు ఇండ్లలో ఉంటూనే ఆన్లైన్ ద్వారా బెట్టింగ్లు చేస్తూ లక్షల రూపాయలను అప్పులు చేస్తూ తన అప్పుల గురించి ఇంట్లో చెప్పుకోలేని స్థితిలో ఉంటూ అలాంటి సందర్భంలోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువత ఉన్నారని అన్నారు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ చేసే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి వారిని శిక్షించాలని వారు కోరారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యువకులకు ఉద్యోగాలు కల్పించాలని అదేవిధంగా మారుమూల గ్రామాల వరకు చేరుతున్న డ్రగ్స్ గంజాయిని నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకొని వాటిని నిర్మూలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం స్థానిక ఏఎస్ఐ సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పట్టణ కేంద్రంలో ఎక్కడైనా యువకులు అనుమానాస్పదంగా కనిపిస్తే వారికి పోలీస్ వారికి సమాచారం తెలియజేయాలని గంజాయి డ్రగ్ స్ ఇతర వ్యసనాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఇంటిదగ్గర కూడా పిల్లలపైన తల్లిదండ్రుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని వారు తిరుగుతాన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటూ బయట తిరగకుండా వారికి తల్లిదండ్రులు కూడా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు సైకిల్ యాత్ర బృందం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ గడ్డం వెంకటేష్ సైకిల్ యాత్ర బృందం నాయకులు సురేష్ జగన్ సోహెల్ మహేష్ శ్రవణ్ శ్రీమాన్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇరపల్లి ముత్యాలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి నాయకులు పగిళ్ల లింగారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు నాయకులు వడ్డేపల్లి యాదగిరి కొండముని కృష్ణ అనసూయ శ్రీనివాస్ హర్షవర్ధన్ రెడ్డి అలీ సాయి శ్రీకాంత్ రాజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## పార్టీ పటిష్టతకై కార్యకర్తలు కృషి చేయాలి

*రామన్నపేట ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ పటిష్టతకై కార్యకర్తలంతా ఏకమై ముమ్మరంగా కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు మిర్జా ఫజల్ బేగ్ కోరారు.శుక్రవారం రామన్నపేట లో జరిగిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి గ్రామ గ్రామాన ఇంటింటికి తిరిగి కృషి చేయాలని పిలుపునిచ్చారు .స్థానిక మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటవెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రుద్రవరం యాదగిరి,కంటి గణేష్ ,దండుగల రాములు ,సత్యం ,రుద్రవరం యాదగిరి, కొంపెల్లి అశోక్ ,చింత లక్ష్మణ్, రాపోలు బలరాం ,బొబ్బిలి నరసింహ, వడ్లకొండ నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తాం

*గుండాల, ఏప్రిల్ 18 ప్రభాత వార్త :*

ఆరగాలం చేమటోడ్చి పండించిన ధాన్యాన్ని తూకం వేయడంలో నిరక్ష ్యం విడకపోతే బిజెపి మండల కమిటీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య గుప్తా హెచ్చరించారు. శుక్రవారం ఆయన గుండాల మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని తూకం వేస్తుందని ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటుంటే తప్ప క్షేత్రస్థాయిలో తూకాలు జరగడం లేదని ఆయన ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తుకాలను వేగవంతంగా చేపట్టాలని, తూకం వేసిన ధాన్యాన్నీ సకాలంలో మిల్లులకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లోని బకాయి రుణమాఫీ నిధులను సకాలంలో రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు .అదును గడిచి సీజన్ ముగుస్తున్న నేటికీ రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఘోర వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. వేసవి సీజన్లో గ్రామాలు నీటి ఎదటి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అకాల వర్షాలతో ఆగమాగమైన అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు .ఆయన వెంట బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, ,బిజెపి సీనియర్ నాయకులు పింగళి విజయ్ రెడ్డి, వెంపటి సురేష్, బొడ్డుపల్లి నరేష్, గొల్లపల్లి సురేష్, మోకు దయాకర్ రెడ్డి, పంజాల బాలరాజు, బుక్క చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. .

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:-*

మే నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు, శుక్రవారం రోజున పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లక్ పల్లి గ్రామంలో గల శ్రీ సాయి మెటల్ క్రషర్స్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి వారు ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు నేడు 12 గంటల పని విధానం కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చిందని అదేవిధంగా కార్మికులకు కనీస వేతనాలజీవోను కూడా తీసుకురాలేదని అన్నారు అందుకే కార్మికుల హక్కులను కాపాడుకోవాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగిళ్ల బాలయ్య యూనియన్ సభ్యులు బోళ్ళ వెంకటేష్ సత్తయ్య శ్రీను యాదయ్య లింగస్వామి గలయ వెంకటయ్య గణేశ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుంచి సిపిఐ పార్టీలో చేరిక

<u>మునుగోడు ఏప్రిల్ 18 ప్రభాతవార్త</u>

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా పోరాటాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు సంబంధించి మునుగోడు మండలంలోని కిష్టాపురం, చీకటిమామిడి ,రావి గూడెం గ్రామాలకు చెందిన సుమారు 50 మంది యువకులు, ప్రజలకు సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్ల వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వారికి కండువాలు కప్పి సీపీఐ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల కర్షకుల హక్కుల కోసం 100 సంవత్సరాల కాలంగా పోరాడిన చరిత్ర సిపిఐ పార్టీదని గుర్తు చేశారు .గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ పాటుపడుతుందని అన్నారు. పేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు పెన్షన్లు మొదలైన సంక్షేమ పథకాలు అందేంతవరకు పోరాడుతామని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కష్టజీవుల కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించిన పార్టీ సిపిఐ పార్టీ అని గుర్తు చేశారు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు త్రాగునీరు అందించేంతవరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నర్సింహారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి



వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బి లాలు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీ లో చేరిన వారు మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బింగి శంకరయ్య,కోనేటి ముత్తయ్య, చంద్రయ్య, చీకటిమానికి చెందిన ఏరుకొండ నగేశ్, ఏరుకొండ రాకేష్ ,చింతల వెంకటయ్య, తాటికొండ సైదులు, రావిగూడానికి చెందిన సంపంగి, కోటి,గణి, చిరంజీవి, నరసింహ వెంకటేష్ ,స్వామి, మరికొంత మందికి పార్టీ కండువాలు కప్పి సిపిఐ లోకి ఆహ్వానించారు.

# మహాప్రభో....రోగాలబారినుండి కాపాడండి...

**..లెంకలపల్లి గ్రామస్తుల మొర**
**...గ్రామ పంచాయతీ ముందు గత పది రోజులుగా కునుకు తీస్తున్న ట్రాక్టర్**
**.... గ్రామంలో పేరుకుపోయిన చెత్త**

<u>మర్రిగూడ,18ఏప్రిల్,ప్రభాతవార్త:</u>

గ్రామంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తరలించి రోగాలబారినుండి కాపాడాలని మండలంలోని లెంకలపల్లి,రాజపేటతండా గ్రామస్తులు జిల్లా సంబందిత ఉన్నతాధికారులను కోరుతున్నారు.ఉ గత పది రోజులుగా ట్రాక్టర్



గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కునుకు తీస్తూ, పనులులేక ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.గ్రామంలో అడుగడుగునా చెత్త పేరుకుపోయి ఈగలు,దోమలు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. ప్రజలు రోగాలబారిన పడకుండా చెత్తను తొలగించాలని కోరుతున్నారు.ప్రతి దినం జరగవలసిన పనులు ఇక్కడ నిలిచిపోవడంతో గ్రామంలో అధికారులు ఉన్నారా..లేరా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఏది ఏమైనా జిల్లా సంబందిత అధికారులు స్పందించి తమ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కాపాడాలని,తక్షణం మండల సంబందిత అధికారులకు జారీ చేసి చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



<u>కొండమల్లేపల్లి,18ఏప్రిల్,ప్రభాతవార్త:</u>

మండల కేంద్రంలోని చెన్నగోని లక్ష్మి,దుర్గయ్య దంపతుల కుమారుడు వెంకటేశ్‌గౌడ్ లక్ష్మిప్రియ వివాహం జనప్రియ గార్డెన్‌లో జరిగింది. ఈవివాహ వేడుకకు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విజయలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రావుల జంగమ్మ వెంకటయ్య యాదవ్ దంపతుల కుమారుడు యాదగిరి యాదవ్ గిరిజారాణిల వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,పిఏసిఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్,దేవేందర్ నాయక్,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,మైనార్టీ నాయకుడు నజీర్ మౌలానా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి,బిక్కు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## జటావత్ బానునాయక్ మృతి బాధాకరం

<u>చింతపల్లి,18ఏప్రిల్,ప్రభాతవార్త:</u>

చింతపల్లి మం డలం ప్రశాంత పురి తండాకు చెందిన జటావత్ బాను నాయక్ మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శుక్రవారం ప్రశాంతపురి తండాలో బానునాయక్ కుటుంబ సభ్యులను రవీంద్రకుమార్ పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.భానునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.వారివెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,పలువురు పార్టీ నేతలు ఉన్నారు.

## సత్ప్రవర్తనతో మానవాళికి మనుగడ సాధ్యం




<u>మర్రిగూడ,18ఏప్రిల్,ప్రభాతవార్త:</u>

సత్ప్రవర్తనతో మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని కమ్మగూడ గ్రామ పోలీస్ ఆఫీసర్ ఎం.వినోద్ అన్నారు.కమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలోని భీమ్లాతండా,భోజ్యతండా గ్రామాలకు విపివోగా నియమితులైన అనంతరం ఆయన కమ్మగూడ ప్రార్థనాలయం ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులతో మాట్లాడుతూ సైబరం నేరం,డ్రగ్స్ ,వాహన అధిక వేగం,చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు.మంచి ప్రవర్తనతో జీవితాశయాలను నెరవేర్చుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,యువత పాల్గొన్నారు.

## జమస్తాన్ పల్లిలో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

**మునుగోడు, ఏప్రిల్ 18 (ప్రభాత వార్త)** మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ రెండవ వార్షికోత్స వాన్ని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ధోటి నారాయణ, మునుగోడు కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నర్సింహ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు ఏనుగు రమణారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పంతంగి పద్మస్వామి, జాజుల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని మరింత వైభవంగా మార్చారు.




## రామలింగయ్యకు శుభాకాంక్షలు

<u>చండూరు,18ఏప్రిల్,ప్రభాతవార్త:</u>



చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సిపిఐ జిల్లా నాయకులు నలపరాజు రామలింగయ్యను శుక్రవారం బంగారిగడ్డలోని స్వగృహంలో మునుగోడు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పెండ్యాల విష్ణు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికవడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.శుభాకాంక్షలు తెలిపినవారిలో ఓయూ విద్యార్థి సంఘం నాయకుడు లెనిన్,ఏఐవైఎఫ్ నాయకులు గడ్డం నవీన్,సందీప్,శివ ఉన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

<u>చింతపల్లి,18ఏప్రిల్,ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంలోని మాల్ (గోడుకొండ్ల) బస్‌స్టాండ్‌వద్ద బిజెపి జిల్లా నాయకులు గోపిడి అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులకు,ప్రజలకు,వ్యాపారస్తులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఎండాకాలం పూర్తయ్యేంతవరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు.చలివేంద్రాలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేష్ సాగర్,లలక్ష్మణ్ సాగర్,గొడ్డేటి పర్వతాలు,పల్లపు శీను,క్రాంతిరెడ్డి,వినీత్, క్రాంతి,తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ప్రముఖులు

<u>గట్టుప్పల్,18ఏప్రిల్,ప్రభాతవార్త:</u>



గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన సురిగి సత్తయ్య యాదమ్మల కుమార్తె వివాహ వేడుకకు శుక్రవారం పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వార్త మునుగోడు ఆర్సి ఇంచార్జ్ కుకుడపు ముత్యాలుగౌడ్, కిసాన్ మోర్చా బిజెపి మండల అధ్యక్షుడు వీరమల్ల రాజుగౌడ్,బిజెపి నాయకులు మాదగోని భిక్షం,దండిగా శంకర్,నవీన్,రాజు,కాంగ్రెస్ నాయకులు ముడిగ నరసింహ,సురిగి రమేష్,రవి, రాఘవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

<u>కొండమల్లేపల్లి,18ఏప్రిల్,ప్రభాతవార్త:</u>

మండల కేంద్రంలోని పాత ఊరుకు చెందిన గుంటోజు మల్లయ్యచారి(70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.మాజీ జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల ముస్లిం మైనార్టీ నాయకుడు నజీర్ మౌలానా,బూడిద మల్లేష్,ఎలిమినేటి సాయిలు ఆర్థిక సహాయాన్ని అంత్యక్రియల నిమిత్తం మృతుడు మల్లయ్యచారి కుటుంబ సభ్యులకు అందజేశారు.పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## దేశంలో సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.......!!

**నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్18 :** దేశంలో సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, బుధవారం నాడు నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన రుద్రాక్షియాదగిరి పుష్ప దంపతుల స్వగృహంలో సన్నబియ్యంతో వండిన అన్నం తిన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ,ఇటీవల కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సన్నబియ్యంతో వండిన అన్నాన్ని తిన్నడం జరిగింది, రోజు కూలికి వెళ్లి జీవనం సాగించే కుటుంబం, పండుగ నాడు కూడ సన్నబియ్యం తిన్న లేని పరిస్థితి అని వీరేశం అన్నారు,



నేడు పేదలైన, ధనికులైన సమానంగా తిన్నలి అనే ఆలోచనతోటే నేడు సన్నబియ్యం పంపిణీ చేసాం,యాదగిరి పుష్ప, ఇళ్లు లేదు,మొదటగా ఇందిరమ్మ ఇళ్లు వీరికే మంజూరు చేస్తా అని అన్నారు, పిఎ సిఎస్ చైర్మన్ వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, కొండయ్య, వార్డ్ నెంబర్లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నతస్థాయికి ఎదిగేలా సన్నద్ధం చేయాలి

మండల విద్యాధికారి అంబటి అంజయ్య

ఘనంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల

26 వ వార్షికోత్సవ వేడుకలు

**కట్టంగూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** కట్టంగూర్ మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాంఠశాలలో 26వ వార్షికోత్సవ వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థు లను చిన్నప్పటి నుండే ఉన్నతస్థాయికి ఎదిగేలా వారిని సన్నద్ధం చేయాలని తెలిపారు. ర్యాంకుల కోసం కాదు.. సమాజ శ్రేయస్సుకు ఉపయోగ పడేలా విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. సమాజంలో పిల్లలు మానసికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సరే తట్టుకోవాలి అంటే చిన్నప్పటి నుండి వారిని ఆ కోవలోనే ఆలోచింపచేసేలా చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ,




పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. అనంతరం కరస్పాండెంట్ కె.వి.ప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ద డానికి కృషి చేస్తున్నా మని, ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించారని తెలిపారు. చదువు ఒక్కటే కాకుండా సంస్కృతీ సాంపుదాయాలు, క్రీడల విషయంలో కూడా రాణిం చేలా కృషి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.వి.ప్రకాశ్, సుప్రభ, ఉపాధ్యాయులు భువనేశ్వరి, రాధ, పర్విన్ ఆరా, ప్రశాంతి. వకానికి, నయోమి, రాధిక, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం నిరంతర కృషి


దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**డిండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** ప్రభుత్వాలురైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతోనే గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. డిండి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను పూర్తిస్థాయి లో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రతి రైతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందా లన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ రవీంద్ర, మండల తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఏవో రెహనా, ఏఈఓ పరమేశ్వరి, ముక్కుమల్ల వెంకటయ్య, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు గడ్డమీది సాయి, మత్స్యకార సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, పార్టీ నాయకులు బాదమోని శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, పొలం లక్ష్మణ్, వావిళ్ళ సాలయ్య, పోలా వెంకటేష్, చినరాములు, తిరుపతయ్య, రాజేందర్ రెడ్డి,బద్య, లక్ష్మీపతి, సీఈవో బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

చిట్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి, పలువురు రైతులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ పంటలు ఎండిపోగా, చిట్యాల మండలం లో సుమారు రెండు వేల ఎకరాల్లో వరి పొలాలు ఎండి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ముప్పది ఐదు వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు, గుడిసె లక్షి ్మనారాయణ, ఐతరాజు యాదయ్య, రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, గోకుల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## విపంచి ఫౌండేషన్ పురస్కారం అందుకున్న డా. నర్రా ప్రవీణ్ రెడ్డి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 18

కవి, రచయిత, తెలుగు ఉపన్యాసకులు డా. నర్రా ప్రవీణ్ రెడ్డి విపంచి ఫౌండేషన్ వారి సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ, పీ హెచ్.డీలను పూర్తి చేసిన ప్రవీణ్ తెలంగాణ గర్వించదగ్గ యువ రచయిత అని, సాహిత్య పరిశోధక వ్యాసాలతో తెలుగు భాషా సాహిత్యానికి తనవంతు సేవలు అందిస్తున్నాడని కొనియాడారు. చిన్న వయస్సులోనే ఉమ్మడి నల్లగొండ సాహితీ మాగాణంలో చెరగని ముద్రను వేసుకున్నాడని పలువురు నర్రా ప్రవీణ్‌ను అభినందించారు. ప్రవీణ్ భవిష్యత్ లో మరిన్ని రచనలు చేసి తెలంగాణకు మరింత ఖ్యాతిని తీసుకురావాలని కాంక్షించారు.కార్యక్రమానికి అతిథులుగా హాజరైన డా. ఏనుగు నరసింహారెడ్డి, నామోజు బాలాచారి, అభినయ శ్రీనివాస్, దరువు అంజన్న, నక్కెర్తి శ్రీనివాస్, ప్రొ. ఎన్. లక్ష్మణ్ రావు, కూర రఘువీర్, గాదె వినోద్ రెడ్డి, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, కూరెళ్ళ నరసింహాచారి చేతుల మీదుగా నర్రా ఈ అవార్డును అందుకున్నారు.






## ద గాడ్స్ యూత్ సభ్యులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త కేతేపల్లి /ఏప్రిల్18



కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన అప్పల గణేష్, ఊర ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు, అదే గ్రామానికి చెందిన దా గాడ్స్ మిత్రులు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి రూ 12 000 రచొప్పున రూ 24 000 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు, అదేవిధంగా గణేష్,ప్రవీణ్ జ్ఞాపకార్థం కొత్తపేట గ్రామంలో నాలుగు నూతన బెంచ్ లను ఏర్పాటు చేశారు,

## స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 18



యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలని, కేవలం ఉద్యోగాపైనే కాకుండా స్వశక్తితో నాణ్యమైన పేవలను అందిస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు నార్కట్‌పల్లి మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి.శుక్రవారం నార్కట్ పల్లిలో గ్రామ పంచాయతీ ఎదురుగా మాండ్ర గ్రామానికి చెందిన ప్రజ్ఞాపురం యాదయ్య లక్ష్మమ్మల కుమారుడు ప్రజ్ఞాపురం లింగస్వామి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామలింగేశ్వర హెర్ కట్టింగ్ షాపును ఆయన ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాండ్ర మాజీ సర్పంచ్ దొండ సౌమ్య రమేష్ ,అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు, మాజీ ఉప సర్పంచ్ తరాల శ్రీశైలం, సిరిపురం భార్గవ రాము, గుండు రమేష్, బండ శంకర్రెడ్డి, పంగ రాములు, నవీన్, అశోక్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశానికీ వివాహ పత్రిక అందజేత

కట్టంగూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మండలంలోని ఆయిటీపాముల గ్రామానికి చెందిన మాజీ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత, దివంగత కర్నాటి రంగయ్య కుమారుడు కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ డైరెక్టర్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామన్న యొక్క ప్రథమపుత్రిక వివాహం సందర్భంగా శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ , అయిటిపాముల గ్రామ మాజీ సర్పంచ్ బెజవాడ సరోజన సైదులు, మాజీ ఉప సర్పంచ్ ముత్యాల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు ముస్కు రవి పాల్గొన్నారు.

# నల్గొండలో రద్దీ ప్రాంతాల్లో పోలీసులు

డాగ్ స్వాడ్ తో తనిఖీలు

శాంతి భద్రతలను పరిరక్షి ంచేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలి: టూ టౌన్ ఎస్సై సైదులు



**నల్గొండ. ప్రభాతవార్త .ఏప్రిల్ 18** నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు టూ టౌన్ ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో నిషేధిత మత్తుపదార్థాలు, ఇతర చట్టవిరుద్ధ వస్తువులను గుర్తించేందుకు శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బస్టాండు తో పాటు లాడ్జి, దుకాణాలను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఎస్సై సైదులు మాట్లాడుతూ.. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కల్పిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.మరియు అదే విధంగా లాడ్జీల్లో బస చేసే వారి సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, వారి యొక్క వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..గంజాయి నిర్మూలనకు కృషి చేయాలిగంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి నిర్మూలనకు ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఎవరైన నిషేధిత మత్తు పదార్థలు వాడితే చర్యలు తప్పవన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే గంజాయి లాంటి మత్తు పదార్థా లను నిర్మూలించడంలో ప్రజలు, యువత కీలక పాత్ర పోషించాలని చెప్పారు. పట్టణంలో గంజాయి మూలాలను తొలగించడం కోసం పట్టణ పోలీసులు పటిష్ఠంగా పనిచేస్తున్నామన్నారు. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై అన్నారు. కార్యక్రమాలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోనియా,రాహుల్ గాంధీ జైలుకు పోవడం ఖాయం

*చింతపల్లి,18ఏప్రిల్,ప్రభాతవార్త:*



నేషనల్ హెరాల్డ్ కేసులో ముద్దాయిలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ రేపో మాపో జైలుకు పోవడం ఖాయమని బిజెపి జాతీయ మాజీ బిసి కమీషన్ మెంబర్ తల్లోజు ఆచారి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేషనల్ హెరాల్డ్ కేసులో ముద్దాయిలు అయినటువంటి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ బిజెపి పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ బదనాం చేస్తున్నారని ఆరోపించారు.నేషనల్ హెరాల్డ్ కేసు 2011 సంవత్సరంలోనే నమోదు అయ్యిందని, అప్పుడు అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారం దొంగే దొంగ అన్నట్టుగా ఉందన్నారు.సిబిఐ చేతిలో ఉన్న కేసుకు బిజెపికి ఏంటి సంబందం అని ఆయన ప్రశ్నించారు.50లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి 5వేల కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని కాజేశారని ఆరోపించారు.యంగ్ ఇండియాలో షేర్స్ పెట్టినేషనల్ హెరాల్డ్‌కు సంబందించి భూములు,బిల్డింగ్‌లను హింగ్ ఇండియా ధారాదత్తం చేయడానికి కుట్ర చేశారని ఆరోపించారు.నరేంద్రమోడీ అధికారంలోకి రాకముందుకే ఈ కేసులు నమోదు అయ్యాయని ఆయన గుర్తు చేశారు.ఈ రోజు సిబిఐ,ఈడి,నరేంద్రమోడీ మీద ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దేశ ప్రధానమంత్రిని,హోం మంత్రిని తమ నోటికివచ్చినట్లు మాట్లాడటం సమన్యాసం కాదన్నారు.ఈ కేసుకు బిజెపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు.సోనియా,రాహుల్ గాంధీ దొంగతనం బయట పడటంతో రేపో మాపో జైలుకు పోవడం ఖాయమని అన్నారు.బిజెపి ప్రభుత్వాన్ని అడ్డుకునేందుకు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సరైందికాదన్నారు. దొంగలకు సపోర్టు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందకు తెలంగాణ ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసు కోర్టులో తెలుసు కోవాలి తప్ప లేనిపోని నిందలు బిజెపిపై వేయడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో ఆమన్‌గల్ జెడ్పీటిసి తండే హరిప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్,సీనియర్ నాయకులు కుక్కుడపు రామకృష్ణ, దావ శ్రీనివాస్,కుంభం శ్రీనివాస్‌రెడ్డి,భీమేష్,గజ్జ అభినవ్,బాల్ జంగయ్య, మహేష్,కొప్పుల తిరుమల్,కోడిదల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు

బద్దం సుధీర్



**ఏప్రిల్ 18 ప్రభాత వార్త :** తిప్పర్తి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం ప్రజలంతా సంతోషంగా ఉన్నారని దేశంలోనే సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారు నేడు ధనికులైన పేదలైన తినాలి అనే ఆలోచనతోనే నేడు సన్నబియ్యం ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందన్నారు

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:*

భూ భారతి చట్టంపై నేడు శనివారం కొత్తపల్లి రైతు వేదికలో మండల స్థాయి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు అనుముల మండల తహసిల్దార్ రఘు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఇతర అధికారులు హాజరుకానున్నట్లు, అవగాహన సదస్సుకు రైతుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

*ఏప్రిల్ 18 ప్రభాతవార్త: తిప్పర్తి*



మండలంలోని రామలింగాలగూడెం గ్రామానికి చెందిన వనపర్తి సైదులు దొంగరి చిన్న సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు . ఇట్టి విషయ మాజీజెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10000 చొప్పున ఇరువురికి 20000 రూపాయలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురిరమేష్ ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనపర్తి అంజయ్య .ముత్తినేని శ్యాంసుందర్. వనపర్తి శ్రీరాములు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా గుడ్ ఫ్రై డే వేడుకలు



**కట్టంగూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** గుడ్ ఫ్రైడేను పురసరించుకొని శుక్రవారం కట్టంగూరు మండలంలోని చిన్నపురి చర్చిలో భక్తి శ్రద్ధలతో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పండుగ సందర్భంగా ప్రార్థనా మందిరం లో ఏసుప్రభువును స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా చేసు కున్నారు. అనంతరం గ్రామంలో శిలువ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్య క్రమంలో ఫాదర్ గ్రేగోరి, శాంసన్, అలెగ్జాండర్, ప్రసాద్, మరయ్య,కొంక ప్రవీణ్, రాయప్ప, ఆనంద్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 18:*



రోజు వారి కూలి పనుల నిమిత్తం వెళ్లి వస్తుండగా ప్రమాద శాత్తువు రోడ్ ప్రమాదం లో మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ కి చెందిన అనుముల మరియమ్మ కు రెండు కాళ్ళు విరగడం జరిగింది అట్టి విషయాని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి. కార్యకర్తలే కాదు వారి కుటుంబాలకి అండగా ఉంటాం అని అన్నారు నల్లగొండ లోని హాస్పిటల్ లో మరియమ్మ ను పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది మరియు వారికి నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టరు ను కోరడం జరిగింది.

## ఘనంగా గుడ్ ఫ్రైడే

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:*



హాలియా మున్సిపాలిటీలోని నిర్మల చర్చిలో గుడ్ ఫ్రైడే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఫాదర్ మార్నేని బాలరాజు ఆధ్వర్యం లో క్రైస్తవులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో గ్రామ భక్తులు పెద్దలు చెన్నుపాటి డోమినిక్, కాకు మాను బాలస్వామి, గాదె శౌరెడ్డి, చెన్ను వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జైవీర్ పరామర్శ

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:*



నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి శుక్రవారం అనుముల మండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన కార్యకర్త చింతకాయల విజయ కుమార్ ఇటీవల మృతిచెందగా కుటుంబాన్ని శుక్రవారం పరా మర్శించారు. అదే విధంగా నల్లగొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిక్షం రెడ్డి ని కూడా పరామర్శించి వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి తోడుంటానన్నారు. ఆయన వెంట అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్, మర్రెడ్డి భానుచందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, చీమల కోటయ్య, శేఖర్ రెడ్డి, వెంగల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం:ప్రభుత్వ విప్

*ఆలేరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

ఆలేరు నియోజకవర్గం గ్రామాలు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్య మని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.ఆలేరు నుండి సిద్దిపేటకు వెళ్లే దారిలో కొలనుపాక గ్రామానికి సమీపంలో ఉన్న పెద్దవాగు పై వంతెనకు నాలుగు కోట్ల 50 లక్షలతో కొలనుపాక నుండి జైన్ మందిరం వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు 18 కోట్లతో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిర్మాణ పనులను శుక్రవారం. ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు శంకుస్థాపనా చేసిన శిలాఫలకాలు వదిలేసిన పనులను పూర్తి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కమిషన్ల కోసం పనిచేస్తే కాంగ్రెస్



పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందన్నారు. ఆలేరు నియోజకవర్గం లో 130 చెరువులు నింపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి ఉందన్నారు. గ్రామ గ్రామాన రోడ్డు పనులు బీటీ రోడ్లు సిసి రోడ్ల నిర్మాణం, గ్రామాలలో నీటి సమస్య లేకుండా చేయడం జరిగిందన్నారు. యువతకు రాజీవ్ యువవికాస్ కింద ప్రతి ఒక్కరికి లబ్ధి పొందే విధంగా చూడడానికి కాంగ్రెస్ పార్టీ ముందుంది అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వరి పంట కోశాక నెల తర్వాత ప్రారంభించే వాళ్లు ఇప్పుడు వరి పంట మొదలు కాగానే ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఇటీవల వడగండ్ల వాన పడి ఆలేరు మండలంలో పటేల్ గూడెం టంగుటూరు శ్రీనివాసపురం సారాజిపేట గ్రామాలలో సందర్శించి రైతులకు ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం చెల్లించడానికి ముందుం టా నని చెప్పానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు పద్మ, మాజీ ఎంపీపీ అశోక్, పట్టణ మండల అధ్యక్షులు ఎజాస్,వెంకటేశ్వ రరాజు, మాజీ ఎంపిటిసి ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, దూసరి మురళి, గాదె సోమిరెడ్డి, మామిడాల

# కేంద్రం కక్షసాధింపుతోనే గాంధీ కుటుంబ సభ్యులపై కేసులు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి నాయకత్వం అక్రమ కేసులతో గాంధీ కుటుంబ సభ్యులను వేధించాలని ప్రయత్నించడం చేస్తుందని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సాముల శివారెడ్డి, టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్‌పాషాలు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీల పేర్లను



చేర్చడం పూర్తిగా ప్రతిపక్ష పార్టీపై కక్ష సాధింపు చర్య అని అనా న్నరు. దర్యాప్తు సంస్థలను వాడుకుంటూ తమకు అడ్డుగా ఉన ్న ప్రతిపక్ష నేతలను అక్రమ కేసులతో అడ్డుతొలగించుకోవాలనిబిజెపి ప్రభుత్వం చేస్తున్న చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబం అనే విషయం దేశ ప్రజలంద రికీ తెలుసని వెంటనే తప్పుడు కేసులను ఉపసం హరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల మల్లయ్య,ఎం.ఎ.అబ్దుల్ మజీద్,సమ్మె ట సుబ్బరాజు,బొడ్డు గోవిందరావు, ముశం సత్యనారా యణ, ఇట్టిమళ్ల బెంజిమన్, పాశం రామరాజు, రామ్మూర్తి,బంటు సైదులు,గంజి శివ,నర్సి ంహాచారి పాల్గొన్నారు.

## మే 11న మట్టపల్లి రజకసత్రంలో అన్నదానం



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్స వాల సందర్భంగా మే 11న రజకసత్రంలో భారీ స్థాయిలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు రజకసత్రం కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ ్య అన్నారు. శు క్రవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకసత్రంలో నిర్వహించే అన్నదానానికి ప్రతి ఒక ్కరు ఆర్థికంగా సహాయసహకారాలు అందించాల న్నారు. రజకసత్రంతో సంబంధం లేని దాసరాజు నారాయణ అనే వ్యక్తి నకిలీ చందా రశీదులను ముద్రించుకొని డబ్బులు వసూలు చేస్తు న్నారని రజక కులస్తులు ఈ విషయాన్ని గమనించాలని సదరు వ్యక్తిపై పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సత్రం కమిటి గౌరవ అధ్యక్షులు సట్టు నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి రేపాకుల కోట య్య, పొనుగోటి కోటయ్య,దుగ్గి గురువర్మ,ఉల్లెందుల రమణయ్య, దూది గాని పిచ ్చయ్య,పొనుగోటి రంగా,గూడెపు నాగలింగం, వడ్లాణపు శ్రీనివాస్, అంజి,వీరయ్య,కళమ్మ,సునిత,నాగయ ్య పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్‌కు రాజ్యాంగబద్ధంగా ఎన్నిక నిర్వహించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ బార్ అసోసియే షన్‌కు రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామి కంగా ఎన్నికలు నిర్వహించాలని పలువురు న్యాయవాదులు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. బార్ అసోసియేషన్‌లో కొంత మంది రాచరికపు విధానంతో ముందుకు వెళుతూ బార్ అసోసియేషన్ ఎన్నిక నిర్వహించకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యపాలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో తెలంగాణ హైకోర్టులో ప్రత్యేక పిటిషన్ రిట్ నెం.11570/2025 ను దాఖలు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో న్యాయవాదులు జకు ్కల వీరయ్య,భూక ్య నాగేశ్వరరావు,పల్లి అలెగ్జాండర్,కుక్కడపు సైదులు తదితరులున్నారు.

## తన్విక హాస్పిటల్ ప్రారంభం

*మోటకొండూర్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో డాక్టర్ పడిగెల శివకుమార్ నూతనంగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో తన్విక హాస్పిటల్ శుక్రవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పైల సుధాకర్ రెడ్డి, శర్మ పంతులు, కొల్లూరి ఆంజనేయులు, సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ,తన్విక హాస్పిటల్ యాజమాన్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్ లు పట్టివేత.

*కోదాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :*

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి శుక్రవారం తెలిపారు జగ్గయ్యపేట మండలం మల్కాపురం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా కోదాడ పట్టణానికి తరలిస్తున్న ట్రాక్టర్లను మండల పరిధిలోని గ్రామ శివారులో పట్టుబడి చేసి డ్రైవర్లు అంబోజి నాగేంద్రబాబు మరియు అంబోజి కృష్ణయ్య లతోపాటు ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రార్థనకు వెళ్తూ ప్రమాదం

*అనంతగిరి(కోదాడ) ఏప్రిల్ 18 ప్రభాత వార్త:*



చర్చిలో ప్రార్థనకు వెళ్తున్న పాస్టర్ కుటుంబం ప్రమాదానికి గురైన ఘటన ఖానాపురం గ్రామ శివారులో చోటుచేసు కుంది. కోదాడ పట్టణంలోని గాంధీన గర్ కు చెందిన కాసర్ల శ్యాంసుందర్ పాస్టర్ గుడ్ ఫ్రైడే సందర్భంగా త్రిపురవరం గ్రామంలోని ఓ చర్చిలో ప్రార్థనకు బయలుదేరుతున్న క్రమంలో మండల పరిధిలోని ఖానాపురం గ్రామ శివారులో మార్గం మధ్యన ఎదురుగా వస్తున్న దాన్యపు లారీ మూల మలుపులో లారీ టక్కరి ఇవ్వగ పాస్టర్ ద్విచక్ర వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి కింద పడిపోయింది.ఈ ప్రమాదంలో పాస్టర్ తో పాటు తన కుటుంబ సభ్యుల్లో పలువురికి కాళ్లు విరగగా మిగతా సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి.కాగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రి తరలించారు.

## అపారమైన ప్రేమ, కరుణ, క్షమాగుణం, సహనం ఉండాలి

*మేళ్లచెరువు ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల ఆర్‌సిఎం చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్థనలు, వేడుకలు, వివిధ పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. చర్చి పెద్దలు వీరారెడ్డి, జోజప్ప, ప్రసాద్ క్రైస్తవ కుటుంబ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ తోటి మనుషుల పట్ల అపారమైన ప్రేమ, కరుణ, క్షమాగు ణం, సహనం ఉండాలని ఏసు ప్రభువు మానవాళికి ఇచ్చిన ఈ పవిత్రమైన సందేశమును చిత్తశుద్ధితో ప్రతి ఒక ్కరు పాటించాలని అన్నారు. ఇంకా మేళ్లచెరువులోగల 13 చర్చిలలో, మండలంలోని వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, జగ్గుతండా, కప్పలకుంటతండా, దుబ్బతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామాలలో గల సుమారు 85 చర్చిలలో క్రైస్తవులంతా భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు, వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భారీ సంఖ ్యలో క్రైస్తవ కుటుంబ సభ్యులంతా పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్లచెరువు ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున ్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో,కోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణ మాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమా రాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ బదిలీ

### - సీనియర్ సివిల్ జడ్జిగా రాధాకృష్ణ చౌహాన్ నియామకం

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న జిట్టా శ్యా ంకుమార్ సాధారణ బదిలీలలో భాగంగా 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా హైద్రాబాద్‌లోని ఎల్.బి.నగర్ న్యాయస్థానానికి బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు విజిలెన్ ్స రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. జిట్టా శ్యాంకుమార్ స్థానంలో సీనియర్ సివిల్ జడ్జిగా సంగారెడ్డి న్యాయస్థానంలో పని చేస్తున్న రాధాకృష్ణ చౌహాన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అ ధ్యక్షుడు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు బదిలీ అయిన జిట్టా శ్యాంకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వీడ్కోలు సమావేశం నిర్వహించడానికి అనుమతి కోరగా అంగీకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని కలిసిన వారిలో న్యాయ వాదులు నారపురాజు శ్రీనివాసరావు,కాల్వ శ్రీనివాసరావు,నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి,ఎస్.రవికుమార్,కుక్కడపు బాలకృష్ణ, జక్కుల నాగేశ్వరరావు,మీసాల అంజయ్య,నాగేందర్ నాయక్,ఎంఎస్.రాఘవరావు తదితరులున్నారు.



## రైస్ మిల్ దినకూలీల నూతన వేతనాల ఒప్పందం చర్చలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని పలు రైస్ మిల్లులలో పని చేస్తున్న దినకూలీల నూతన కూలీ వేతనాల ఒప్పందం పెరిగిన ధరలకు అనుగు ణంగా నిర్ణయించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను శుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులను కోరారు. శు క్రవారం మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సిఐటియు అనుబంధ దినకూలీల వేతనాల విషయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ గతంలో వేతనాలవిషయంలో జరిగిన చర్చలు ఫలించలేదని పేర్కొంటూ నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతుండటం వల్ల వారి బ్రతుకు భారమవుతుందని, వేతనకూలీ పెంచి వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్

# అందరి సహకారంతో వార్డు అభివృద్ధి

## -కాంగ్రెస్ పార్టీ 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకీరామ్‌రెడ్డి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో 25వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాననిఆ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి కృషి చేస్తున్నారు. గత పదేళ్ల నుండి వార్డులో పెండింగ్‌లో ఉన్నసమస్యలను గుర్తించి ఆ పనులను పూర్తి చేయించేందుకు శ్రీకారం చుట్టారు. ఉదయం 5గంటల నుండి వార్డుల్లోని ప్రతి కాలనీల్లోపర్యటిస్తూ ప్రజలను పలకరిస్తూ సమస్యలను గుర్తిస్తున్నారు. సుమారు రెండు గంటల పాటు వార్డుల్లోనే పర్యటిస్తున్న తరుణంలోపలు సమస్యలు దృష్టికి వస్తున్నాయని, వాటిని అధిగమించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే వార్డుల్లో డ్రైనేజీ మరమ్మతులు,తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించి దోమలను నివారించారు.అదే విధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులకు సంబంధించిన దరఖాస్తులను అర్హులైనవారి నుండి స్వీకరించారు. అధికారులతో సమన్వయం చేసి సంక్షేమ పథకాలను నిజమైన లబ్దిదారులకు



అందిస్తామని, ఇప్పటికేఆ వార్డు ఇంచార్జి చెప్పారు. ఎమ్మెల్యే సహకారంతో వార్డు నుండి సుమారు 50మందికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులనుఅందజేశారు. ఇటీవల ప్రవేశపెట్టిన సన్న బియ్యం స్కీమ్‌ను వార్డుల్లో అమలు చేసిందంలో భాగంగా కుటుంబ సమేతంగాలబ్దిదారుల ఇండ్లలో భోజనం చేసినట్లు తెలిపారు. వార్డు ప్రజలకు అర్ధరాత్రి ఆపద వచ్చినా..తనను సంప్రదించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తనవంతు సహాయం ఒదిస్తానన్నారు. గణేష్ నవరాత్రి వేడుకల సమయంలో ఈ ప్రాంత మహిళలకు కోలాటం నేర్పించిఅవసరమైన సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. వార్డు అభివృద్దే లక్ష్యంగా నిధులను మంజూరు చేయించి పలు కాలనీల్లో నెలకొన్నసమస్యలను పరిష్కరిస్తానన్నారు.

## వేసవిలో బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగహన కార్యక్రమం

*మాడుగులపల్లి, ఏప్రిల్ 18ప్రభాతవార్త*



పోషణ పక్షం కార్యక్రమం లో భాగంగా మాడుగులపల్లి ఎం ఆర్ సి భవనం లో, ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమం లో, గర్భిణీ మహిళలు, బాలింతలు, కిషోర బాలికలు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, సమతుల ఆహారం, వేసవి కాలంలో ఎండ వేడిమికు తీసుకోవాల్సి న తగు జాగ్రత్త లపై సిడీపిఒ చంద్ర కళ అవగాహనా కార్యక్రమం ను ఏర్పాటు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో సురేష్ కుమార్, విద్యాధికారి సి ఎచ్ వెంకటమ్మ, ఎపిఎం చంద్ర శేఖర్, అంగన్వాడీ సూపర్ వైజర్ 1, లక్ష్మి ృ, అంగన్వాడీ సూపర్ వైజర్ 2, నాగమణి, గర్భిణీ మహిళలు, బాలింతలు న్నారు.

## పేదింటి ఆడపిల్ల వివాహానికి ఆర్థికసాయం.

*మాడుగులపల్లి, ఏప్రిల్ 18ప్రభాతవార్త*



మండలంలోని, చిరుమర్తి గ్రామానికి చెందిన పేదింటి ఆడపిల్ల, కూరెళ్ల వెంకటయ్య, లక్ష్మి ృ ల కుమార్తె చంద్రిక వివాహానికి, బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో, శుభకార్యానికి కావాల్సి న సరుకులు, ఇతరత్ర వస్తువులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వళ్ళోజు ప్రసాద్ ఆధ్వర్యంలో అందచేశారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు నామ సుందరయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ, షేక్ జానీ, బిట్టు, అల్లా బకాష్, కొండా సైదులు, నామ వెంకన్న, గొట్టిపర్తి యల్లయ్య ముత్తయ్య తదితరులున్నారు.

## ఐఎన్టీయూసి సదస్సును విజయవంతం చేయండి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఈనెల 20న మండల కేంద్రంలో నిర్వహించనున్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్( ఐఎన్టీయూసీ) నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంబటి సోమయ్య అన్నారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల పునరుద్ధరణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పథకం అమ లు కొరకు పోరాటం, ఉపాధి హామీ పథకం కేంద్ర నిధుల నిర్వీర్యం, పరిశ్రమలలో శాశ్వత ఉద్యోగుల కొనసాగింపు, సమాన పనికి సమాన వేతనం, మిషన్ భగీరథ, అంగన్ వా డి, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన తదితర పలు డిమాండ్ల సాధన కొరకు సంఘం చేపట్టే ఐక్య కార్యాచరణ పై సదస్సులో తీర్మానించనున్న ట్లు తెలిపారు. సదస్సుకు సంఘం ముఖ్య నాయకులతో పాటు పలువురు ప్రము ఖు లు హాజరవుతున్నట్లు తెలిపా రు. ఆయ న వెంట సంఘంనియోజకవర్గ అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్ తదితరులున్నారు

## సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి

*వేములపల్లి, ఏప్రిల్ 18ప్రభాత వార్త*



మండల కేంద్రం లో నార్కెట్ పల్లి అద్దంకి రాష్ట్ర రహదారి, వేములపల్లి వద్ద సర్వీస్ రోడ్డు ను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగ కుండా చూడాలని, సర్వీస్ రోడ్డు లేక ఎంతో మంది రోడ్డు ప్రమాదలకు గురై ప్రాణాలు కోల్పోయరని, ఇకనైనా అధికారులు, పాలకులు దీనిపై దృష్టి సరించాలని సీపీఐ మండల పార్టీ కార్యదర్శి జిల్లా యాదగిరి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

## నూతన భవనాన్ని మంజూరు చేయాలని వినతి

*తిరుమలగిరి. ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లోతుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ను జూనియర్ కళాశాల అధ్యాపక బృందం వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు.నరేష్ ,సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు బాల్త శ్రీనివాస్,కట్ట దయాకర్ , మహేందర్ పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందజేత... శ్రీరామ్ తండా చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధరావత్ రాజు ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించాడు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పై నరేష్, ఎర్ర యాదగిరి, జమిలాల్, నాయని కృష్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు. .




## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని మస్జిద్‌లలో వక్ఫ్ సవరణ చట్టం పట్ల ముస్లీంలు నిరసన వ్యక్తం చేయడంతో పాటురద్దు చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. శుక్రవారం స్థానిక సీతారాంపురం అరాఫత్ మస్జిద్, ఇస్లాంపురలోని హనిఫాగని మస్జిద్,బంగారుగడ్డలోని అక్బర్‌సిద్దిక్‌మస్జిద్, తాళ్లగడ్డలోని మొహమ్మదియా మస్జిద్, గౌసెనగర్‌లోని అబిదాకరీమ్ మస్జిద్‌లలో నమాజ్‌అనంతరం అయా మసీదుల ఎదుట కమిటి ప్రతినిధులు, ఇమామ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. వక్ఫ్ సవరణ చట్టం వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకుఅప్పగించేందుకేనన్నారు. వెంటనే ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసి వక్ఫ్ ఆస్తులను ముస్లీం సక్షేమానికి వినియోగించాలని వారన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే

*మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*




మిర్యాలగూడ పట్టణంలోని విశ్వాస పరిచర్య ప్రార్ధనామందిరంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగానిర్వహించారు. మూడు రోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలతో పాటు క్రీస్తు బోధనలను ప్రజలకు వివరించారు.ప్రాణ, ప్రేమ త్యాగానికి క్రీస్తు సిలువ మోయడమే నిదర్శమని ఫెయిత్ బంజారా వ్యవస్థాపకులు హన్యానాయక్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యేసుక్రీస్తు శాంతియుత జీవన విధానాల బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు, పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని డొంక తండ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులు ధనావత్ హరిచంద్ర తల్లి ధనావత్ చావలి అనారోగ్యంతో మృతి చెందటంతో శుక్రవారం బాధిత కుటుంబాన్ని ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ పరామర్శించారు. మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఆయన వెంట డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అ ద హాక్ ఇంచార్జ్ పామోజు వెంకటాచారి, త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ, కలకొండవెంకటేశ్వర్లు, ధనావత్ బిచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు. రా గడప గ్రామంలో ఇటీవల మృతి చెందిన సాంబశివాచారి దశదినకర్మల్లో పాల్గొని నివాళులర్పించారు. అంతకుముందు బొర్రాయిపాలెం మాజీ సర్పంచ్ కత్తి లింగమ్మ మాతృమూర్తి మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని, అదే గ్రామానికి చెందిన మృతుడు మొండి కత్తి కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు కత్తి వెంకటేశ్వర్లు, భాస్కర్, శ్రీరాములు తదితరులున్నారు.

# భూభారతి యాప్‌ను స్వాగతిస్తున్నాం

*గరిడేపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి యాప్ ను సిపిఐ పార్టీ స్వాగతిస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన గరిడేపల్లిలో శుక్రవారం మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం చేసే చట్టాలను అధికారులు నిజాయితీగా బాధ్యతగా అమలు చేస్తేనే ఏ సంక్షేమ పథకమైన విజయవంతమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని కూడా అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం ధరణి యాప్ ను తీసుకొచ్చి రెవెన్యూ అధికారులకు విశేష అధికారాలను



చూస్తే వారు ఇష్టం వచ్చిన విధంగా ధరణి యాప్ లో పట్టేదారుల పేర్లను మార్పులు చేర్పులు చేసి రైతాంగంతో ఆటలు ఆడుకున్నారని ఆరోపించారు. ధరణి యాప్ కారణంగా అనేకమంది రైతులు భూములు కోల్పోయి ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని తెలిపారు. రెవిన్యూ అధికారులు, అప్పటి వీఆర్వోలు తమ అక్రమ సంపాదన కోసం సర్వే నెంబర్లలో ఉన్న విస్తీర్ణం కూడా పెంచి పట్టాలు ఇచ్చారని తెలిపారు. సర్వే నెంబర్లలో భూమి తక్కువ పట్టేదారులు ఎక్కువగా ఉన్నారని వాటన్నిటిని సరిచారని ఆయన కోరారు. ధరణి లో ఉన్న లసుగులను ఆధారంగా చేసుకుని డబ్బులు ఇచ్చిన వారికి తమకు ఇష్టం వచ్చిన విధంగా దొంగ పట్టాలు చేయడంతో పొజిషన్ పై ఉన్న రైతుకు పట్టలేకుండా పోయిందని ఈ పరిస్థితి చాలా మంది రైతులు ఎదుర్కొంటున్నారని, వాటన్నింటినీ ఇప్పుడు భూ భారత్ ద్వారా సరిచేయరని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూభారతి యాప్ గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి యాప్ మాదిరిగా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలుచేసి చరిత్రలో నిలిచిపోయే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుం దూరు వెంకటరెడ్డి, నబిసాహెబ్ పాల్గొన్నారు.

## మహిళలకు డప్పుల బహుకరణ

*గరిడేపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త. :*

గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీకి పొనుగోడు గ్రామానికి చెందిన డాక్టర్ మద్దిమడుగు సైదులు 20 డప్పులను శుక్రవారం అందజేశారు. పొనుగోడు గ్రామానికి చెందిన స్వర్గీయ మద్దిమడుగు గురవయ్య జ్ఞాపకార్థం డాక్టర్ మద్దిమడుగు సైదులు శోభ దంపతులు 15 వేల రూపాయల విలువగల ఈ డప్పులను అందజేసినట్టు తెలిపారు. కళా రంగంలో పురుషులకు దీటుగా మహిళలు రాణించడం విశేషం అన్నారు. కళాకారులుగా రాణిస్తున్న మహిళలను వారిని ఆదరిస్తున్న సతీష్ మ్యూజిక్ అకాడమీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వారికి



అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. డాక్టరేట్ పొందిన డాక్టర్ మద్దిమడుగు సైదులు సతీష్ అకాడమీ కళాబృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్థాగత నిర్మాణంతో టిడిపి బలోపేతం

*గరిడేపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :*

సంస్థాగత నిర్మాణంతోనే టిడిపి పార్టీ బలోపేతం అవుతుందని హుజూర్నగర్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్ల గౌడ్ అన్నారు. మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ సభ్యత్వ కార్డులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏదైనా ప్రమాదంలో సభ్యత్వం ఉన్న కార్యకర్త చనిపోతే ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ లభిస్తుందని నేటి పాలకుల పనితీరు నచ్చక పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్న విషయం నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరు సభ్యత్వ కార్డులను స్వీకరించాలని కోరారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ



అభివృద్ధి కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. త్వరలో హుజూర్నగర్ నియోజకవర్గంలో వార్డు, గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చామ కూరి రామ్మూర్తి, వార్డు సభ్యులు బత్తిని లక్ష్మయ్య, మండవ శేష్ గౌడ్, అనంత నరసయ్య, మేకపోతుల రామకృష్ణ, అనంత కాశయ్య, వట్టికూటి వెంకటేశ్వర్లు, కోట వెంకటేశ్వర్లు, కత్తి వెంకటేశ్వర్లు, కోట అంజయ్య, కోట సైదులు, గుండె పంగు అభి, కోట ప్రవీణ్, కుర్రి ఉమేష్ పాల్గొన్నారు.

# సర్వలోక రక్షణకు క్రీస్తు రక్తం చిందించాడు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

ప్రపంచ మానవాళి సర్వలోక రక్షణ కోసం దేవదేవుని కుమారుడు ఏసుక్రీస్తు శిలువ మీద తన రక్తాన్ని చిందించాడని మానవుల పాపాలను, దోషాలను ప్రక్షాళన చేయడానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశాడని ఫాదర్ మారయ్య అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందపురంలో గల సెయింట్ జోసెఫ్ చర్చిలో ప్రత్యేక దివ్య బలిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు శాంతి, క్షమ, దయాగుణంతో కూడిన జీవితాన్ని ప్రజలకు బోధించాడన్నారు. క్యాథలిక్ విశ్వాసులకు గుడ్ ఫ్రైడే సందేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో అనేక జంతురాశులను సృష్టించిన భగవంతుడు మనుషుల్లో మాత్రమే వివేకం,



జ్ఞానాని ఎ ఇచ్చి భూలోక రాజ్యంపై వారికి ఆధిపత్యంతో కూడిన జీవనం అందించాడని తెలిపారు. దేవదేవుడు ఆశయాలను పట్టించుకో

ని మనుషులు సోదరభావం, సహకార జీవనం మరిచి దురాశ, ఇతర వ్యామోహాలతో పాపకార్యా లు చేస్తూ అపవిత్రులవుతున్నారని, సమాజాన్ని అశాంతిపాలు చేస్తున్నారని పేర్కొన్నారు. సరైన దివ్యమార్గం చూపిన ఏసుక్రీస్తు సందేశాలను పాటించి మానవాళి ఉన్నత జీవితాన్ని కొనసాగించాలని పేర్కొంటూ దివ్యప్రసాదాన్ని క్రైస్తవ భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సుపీరియర్, గాలి సుందరి, పుష్ప, బాల సుం దరి, కుసుమ, క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

తిలక్‌నగర్‌లో...... పట్టణంలోని తిలక్‌నగర్ సిఎస్ఐ పెద్ద చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు పాస్టర్ ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ సంఘం తరపున 1000 మంది ఉపవాసం ఉన్న క్రైస్తవులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి సెక్రటరీ కోలపూడి పద్మ, కోలపూడి జ్యోతియోహాన్, జాన్‌రత్నం, కోలపూడి కళ్యాణ్, దగ్గుపాటి సతీష్, గోలి సైదులు, జాన్‌వెస్లీ, ఏరియా, రవి, రమేష్, ప్రేమ్‌చంద్, మామి డి అశోక్, మణికుమారి, రోజమ్మ, విజయరాణి, కాంతమ్మ పాల్గొన్నారు.

## 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

పట్టణంలోని గోవిందపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 6గరు విద్యార్థులు 5వ తరగతి అడ్మిషన్ల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టె శ్రీనివాస్ శు క్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన దాసరి అఖిల్, దగ్గుపాటి హాని, లింగాల రిషిక, దా ర్ల గణదీప్, బొల్లెద్దు అభిజ్ఞ, ఉండేటి నవ్యతేజస్విని లు గురుకుల పాఠశాల 5వ తరగతిలో అడ్మిషన్లు పొందినట్లు తెలిపారు. గత ఏడాది 19మంది విద్యార్థులు గురు కుల సీట్లు సాధించారని తెలిపారు.

# హుజూర్ నగర్ వార్త

## వేసవి తాపాన్ని తీర్చడానికే చలివేంద్రాల ఏర్పాటు



*నేరేడుచర్ల ఏప్రిల్ 18 ప్రభుత్వ వార్త*

ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి మ్మలు అన్నారు, శుక్రవారం స్థానిక ప్రధాన కూడలి వద్ద వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకొని దాహార్తిని తీర్చుకోవాలని కోరారు, స్వచ్ఛంద సంస్థలు వేసవికాలంలో తాగునీరు అందించి దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు, అనంతరం పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జిల్లా సాంప్రదాయాల ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత, జిల్లా కమ్యూనిటీ ఇన్ చార్జ్ కందిబండ వాసంతి, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ మ్మ నరసింహారావు, రీజనల్ చైర్మన్ వెచ్చ సతీష్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీ మ్మ ప్రసన్న, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఐత సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి, కోశాధికారి చెరుకు కవిత, మాజీ అధ్యక్షుడు ఊటుకూరి నటరాజ్, గూండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, తడకమళ్ళ పరమేశం, వీరవల్లి కోటేశ్వరరావు, గజ్జల కోటేశ్వరరావు, పాల్వాయి గోపాలకృష్ణ, నోముల రామారావు, కట్టమూరి మధు, గరిణె వాసు, రాచకొండ రవి, అశోక్, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద వైద్య చికిత్సకు లయన్స్ క్లబ్ చేయూత



*నేరేడుచర్ల ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ చెందిన నిరుపేద రెడపంగు శోభన్ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య చికిత్స కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.3000 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేదవారికి సేవా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తుందన్నారుఈ ఆర్థికసహాయం అందించడంలో సహకరించిన వల్లూరి శ్రీనివాస్, కొణతం సీతారాం రెడ్డి, బట్టు మధులకు ను అభినందించారుఈకార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు చింతకుంపూర్ణచంద్రారెడ్డి, చిత్రంవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల ఏప్రియల్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం 33/11 కెవి ముకుందాపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కల్లూరు నూతన ఫీడర్ పనులు జరుగుతున్నందున ఈ ఫీడర్ పరిధిలో ఈనెల 19 శనివారం ఉదయం 0700 గంటల నుండి మధ్యాహ్నం 1200గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున వినియోగదారులు సహకరించాలని నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ శుక్రవారం కోరారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు: బీర్ల ఐలయ్య

### కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం విక్రయించాలి

*రాజాపేట, ఏప్రిల్ 18 (ప్రభాతవా ర్త)*

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర చెల్లిస్తుందని దళారులను నమ్మి మోసపోకుండా వడ్లను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి లబ్ధి పొందాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రాజాపేట మండలం రేణికుంట పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు సెంటర్ ను శుక్రవారం రాజపేట సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పి ఎ సి ఎస్ ఛైర్మెన్ చింతలపురి భాస్కర్ రెడ్డి, ఆలేరు ఎ ఎం సి ఛైర్మెన్ ఐనాల చైతన్యరెడ్డి, డైరెక్టర్స్ సిలివేరు బాలరాజు గౌడ్, విట్టల్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఏడిఏ శాంతినిర్మల, ఏవో



పద్మజ, ఏఈఓ లు ప్రిణీత, అంజయ్య, వినీత, భవ్యత, వెంకటరెడ్డి, నర్సింహులు, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, డైరెక్టర్స్ కత్తుల అంజిరెడ్డి, ర్యాకం నర్సింహులు,మాదోతు నర్సింగ్, జెల్ల బిక్షపతి, గుంటి కృష్ణ, ధర్మ గోపాల్ రెడ్డి, జన్నెపల్లి ప్రభాకర్ రెడ్డి, మర్ల నాగరాజు, వెంకటాపురం నర్సమ్మ, గొల్లపల్లి భాగ్యమ్మ, దాచేపల్లి శ్రీనివాసులు, ప్రజా ప్రతి నిధిలు, మండల నాయకులు, రైతు సంఘల నాయకులు, రైతులు పి ఎ సి ఎస్ సంఘ సిబ్బంది సీఈఓ సిలివేరు శేఖర్, మార్క బిక్షపతి, వల్లూరి శివరాములు, పల్లె శివకుమార్, రేణికుంట ఉప్పలయ్య, గోల్లూరి రఘుపాల్, పచ్చిమడ్ల యాదగిరి, నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారి, రాజాపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రామ్ జీ నాయక్, కాలే సుమలత, మేడిశెట్టి సురేందర్, ఆర్కాల గాల్ రెడ్డి, రేగు సిద్ధులు ఆడెపు శ్రీశైలం లున్నారు. మండలంలో వరి ధాన్యము కొనుగోలు సెంటర్లు రాజాపేట, పాముకుంట,సింగారం, జాల, కుర్రారం, పారుపల్లి, బొందుగుల, సోమారం, లక్ష్మక్కపల్లి, దూది వెంకటాపురం, రఘునాథపురం, చల్లూరు, బేగంపేట, రేణికుంట, నర్సాపురం గ్రామాల్లో కూడా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయను పిఏసిఎస్ తరపున శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

# 27న వరంగల్ సభ విజయవంతం చేయాలి

*రాజాపేట, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*

ఈనెల 27వ తేదీన వరంగల్ సమీపంలో జరిగే టిఆర్ఎస్ 25వ, పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో టిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. శుక్రవారం రాజాపేట చెలిమిడి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గొంగిడి సునీత హాజరై మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి రాష్ట్రంలో సున్నా సీట్లు దక్కనున్నాయని, అబద్ధాల మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రేవంత్ సర్కార్ అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల ప్రజల చిత్కారాలను ఎదుర్కొంటున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ పార్టీ తిరుగులేని స్థానాలు దక్కించుకుంటుందని అన్నారు, తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై గొంగిడి సునీత ఆగ్రహానికి లోనై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్నతల్లిని మారుస్తాడా



అని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని పక్కకు పెట్టి ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. నీళ్ల నిధులు నియామకాలు గూర్చి టిఆర్ఎస్ పోరాటం చేస్తూ తెలంగాణ సాధించుకోగా, నిరక్ష ర్ల నిరసనలు నిర్బంధాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు. పరిస్థితులను అర్థం చేసుకొని వరంగల్ సభకు మహిళలు వచ్చేందుకు ప్రోత్సహించకూడదని, స్వచ్ఛందంగా వస్తే ఆహ్వానించాలని సునీత కోరారు. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్,, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, యువజన విభాగము అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్ మర్ల నాగరాజు, కొమ్ము పాండు, పంబ కర్ణాకర్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోలుగు సోమలింగం, కరీం, లక్ష్మణ్ నాయక్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు వీరేశం, బిల్లకుదురు రాజు, పంబ కర్ణాకర్ గుంటి కృష్ణ రాములు నాయక్, భగత్ సింగ్, మండల పార్టీ మహిళా అధ్యక్షులు ఎడ్ల బాలలక్ష్మి ్మ, మండల పార్టీ ఉపాధ్యక్షులు బోగ హరినాథ్, కురారం భాస్కర్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. 27 సభ అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందనిఅక్టోబర్ నెలలోగా ముగించా లని గొంగిడి సునీత వివరించారు. ఉద్యోగ విరమణ చేసిన మాజీ ప్రధానోపా ధ్యాయులు ఇప్ప వెంకటయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# కాంగ్రెస్ పాలనలో అంతా మోసపోయారు

*ఆలేరు ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పాలనలో రైతులు, కూలీలు, కార్మి కులు, మహిళలు అంతా మోసపోయారని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ లు ఆరోపించారు. ఆలేరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పార్టీ ఆవిర్భావ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశం దొంతిరి సోమిరెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఈనెల 27న వరంగల్ పట్టణంలో జరిగే బిఆర్ఎస్ రజతోత్స వ సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ ప్రజల అభిమాని కేసిఆర్ పాల్గొన నున్నాడని



తెలిపారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో సాధించిన ప్రగతిని వివరిస్తూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ముఖ్యంగా రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించనున్నాడని తెలిపారు. రాష్ట్రంలో అనేక మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయకుండా ప్రజల్ని మోసగించిందని ఆరోపించారు. ప్రజలు ఇప్పుడు తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో జరిగే మహాసభకు పార్టీ శ్రేణులు అభిమానులు అధికసంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, పి ఏ సీ ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ జెనరల్ కుండె సంపత్, పంతం కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, రచ్చ రామ్ నర్సయ్య,మామిడాల భాను, బక్క రాంప్రసాద్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, జెల్లి నర్సింహులు, పల్లె మహేష్, గోరెమియా, ఎండీ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

*ఆలేరు ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*

పట్టణం లో ఆర్యవైశ్య సంఘం లో నూతన కార్యవర్గం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు నూరి వీరేశం, మండల అధ్యక్షులు సముద్రాల కుమార్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడుగా సముద్రాల శ్రీనివాస్ ఐడియా, ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్, సముద్రాల రవి, కోశాధికారి సముద్రాల శీను, బిలాల్పూర్, సహా కార్యదర్శి తోట ప్రశాంత్, పొద్దుటూరి కుమార్, ఉపాధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్, పవర్ బి కాశీనాథ్, పి ఆర్ ఓ చొలేటి నాగేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరు మల్లికార్జున నాగ బండి నాగేందర్ వడకంటి సందీప్ మురారి శెట్టి వెంకటేష్ మురారి శెట్టి అశోక్ పొద్దుటూరి మల్లేశం ముఖ్య సలహాదారులుగా పసుపు నూరి వీరేశం సముద్రాల సత్యం సిహెచ్ ప్రకాష్ తాటికొండ ఉపేందర్ గంప కృష్ణ సముద్రాల శ్రీధర్ ఐత వెంకటేష్ నాగబండి జగదీష్ గండె అంజయ్య తదితరుల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




## సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

*రాజాపేట, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*



నేరాల నియంత్రణకు అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏసీపీ రమేష్ సూచించారు. మండలం లోని బేగంపేట గ్రామంలో గ్రామస్తులకు నేరాల నియంత్రణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, ఆస్తి నేరాలు, ఇతర నేరాలను గుర్తించడంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎస్సై అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ కరుణాకర్, మాజీ జెడ్పిటిసి బిక్షపతి గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

## ఉన్నత చదువులపై అవగాహన

*రాజాపేట, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*



ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ తెలంగాణ విశ్వవిద్యాలయం లో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కే. స్ఫూర్తి ,జి .ప్రవంతి, టీ .నిషిత, నజరానాలు రాజపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 9వ, తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉన్నత చదువుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పిల్లలు శ్రద్ధగా విని వారి అభిప్రాయాన్ని తెలిపారు. సందేహాలను నివృతి చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పైరవీలు పక్కకు పెట్టి ట్రాక్టర్లను సీజ్ చేయండి



*రాజాపేట, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*

రాజపేట మండలంలోని రేణిగుంట, బేగంపేట, ధర్మారెడ్డి గూడెం వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చోరుగా సాగుతోందని చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మండల ప్రజలు నాయకులు రైతులు వివిధ పార్టీల బాధ్యులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేయాలని పోలీసులను ఆదేశించారు. ట్రాక్టర్ల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి ఏసీపీ తో హెచ్చరికలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకొని ఉన్నట్లు హామీ ఇచ్చారు. కాగా రాత్రి వేళలో, అనుమతు లేకుండానే ఇసుక జోరుగా సాగడంతో రేణిగుంట, బేగంపేట, ధర్మ రెడ్డిగూడెం ఇతర ప్రాంతాల్లో మాఫియా గా తయారై అటు పోలీసులను, జర్నలిస్టులను, పలు పార్టీల నాయకులను రైతులను బెదిరిస్తూ దాడికి ప్రయత్నిస్తున్నారని బీర్ల ఐలయ్యకు చెప్పారు. 24 గంటలు పూర్తిగా నిఘా వేసి అక్రమంగా ఇసుక తరలించే వారేవరైనా ఉపేక్షి ంచవద్దని, పైరవీలను పక్కకు పెట్టాలని వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేయాలన్నారు. ఎస్సై అనిల్ కుమార్ కు చెప్పారు. అక్రమ ఇసుక రవాణాతో భూగర్భజలాలు అడుగంటి పోవడం భవిష్యత్తులో ఇసుక సమస్య తలెత్తే పరిస్థితులు రానున్నట్లు ఇప్పటికే ప్రజలు రైతులు నీటి సమస్యకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు చెప్పారు. రేణిగుంట పిఏసిఎస్ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగం దేశానికి ఆదర్శం

## రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

భారతదేశంలో ప్రతి ఒక్కరు సమానంగా స్వచ్ఛత వాతావరణంలో ఉండేలా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రచనయే నేటి భావితరాలకు అన్ని వర్గాలకు సమకూలంగా ఫలాలు అందేలా కృషి చేశారని రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం చివ్వెంల మండల పరిధిలోని మున్యా నాయక్ తండ గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన పీక్లా తండాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మేధావులలో ఒకరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో డిగ్రీలు చదివి భారత దేశంలోని అన్ని కులాలు అన్ని మతాల ప్రజలు నా కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి ఒక్క వర్గాలకు సమన్యాయం చేకూర్చేలా భారత రాజ్యాంగాన్ని లిఖించారని అన్నారు.ప్రపంచ దేశాలలో ముఖ్యమైన దేశాలను పర్యటించి ఆయా దేశాలలో ఉన్న రాజ్యాంగ ని చదివి వాటి నుండి గ్రహించి భారత దేశ రాజ్యాంగాన్ని దృఢమైన లిఖిత రాజ్యాంగంగా సంవత్సరలు పాటు కష్టపడి భారత రాజ్యాంగాన్ని లిఖించాలని అన్నారు.నేటి సమాజంలో యువత కష్టపడి భావి భవిష్యత్తులో అత్యున్నత పదవులు ఉద్యోగాలు పొందాలని అన్నారు.సమాజంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి పనులు వైపు సాగాలని కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే అన్ని సంక్షేమ పథకాలు అర్హత ఉన్న అన్ని కులాల వరకు అందించేలా ఆనాడే భారత రాజ్యాంగంలో రాసిపెట్టిన ప్రపంచ మేధావి అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీర్తి ఏ భారతదేశానికి ఇంకా గొప్ప మహోన్నతునిగా ఎదిగేలా చేసిందని అన్నారు. భారతదేశంలో ఉన్న 130 కోట్ల ప్రజలు అందరూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశం రాష్ట్రంలో ఉండే వాటిని అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసి దేశ జనాభా యే కుటుంబ సభ్యులుగా భావించి దేశం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు కూడా భారత రాజ్యాంగాన్ని,అంబేద్కర్ జీవిత కథనాన్ని చదువుకోవాలని కోరారు. భారత దేశంలోనే జనాభా ప్రతి ఒక్కరు కూడా ఎన్ని తరాలకు అయినా మరువలేని మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, జిల్లా షెడ్యూల్ కులాల అధికారులు కే శంకర్, లత, తహసిల్దార్ కృష్ణయ్య, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేశ్వర్, సామాజిక కార్యకర్త నరసింహారావు,మాజీ సర్పంచ్ బికారి, మాజీ ఎంపిటిసి సుశీల సాగర్, విగ్రహ దాత సురేష్,విద్యార్థి సేన నాయకులు,సంఘనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్

### ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని నకిలీ విత్తనాల తో జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో కోంారు. సంభ ందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలి అన్నారు. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారమని వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉందని విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని పిడి యాక్ట్ తప్పదని,షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉండడంతో నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ సూచించారు.నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు కోరారు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయ వద్దని,ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.

నూతనకల్.. ఏప్రిల్ 18 ప్రభాత వార్త.



.ఈనెల 27న వరంగల్లు లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఉప్పుల వీరు యాదవ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశ ానుసారం వారు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ అహర్నిశలు కృషి చేశాడని అన్నారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేదలకు,రైతులకు, వికలాంగులకు,యువతకు అనేక విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు.ఈనెల 27న వరంగల్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ రజితోత్సవ మహాసభను విజయవంతం చేయాలని,దీనికై ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకం ్తలు,నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మోడీ,అమిత్ షా లను విమర్శించే స్థాయి అద్దంకి కి లేదు

తుంగతుర్తి, ఏప్రిల్18, ప్రభాత వార్త.



సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఈడి ఎక్కడ అరెస్ట్ చేస్తుందనే ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా పై వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు నోటి దురుసుఎక్కువ అని గతంలో సొంత పార్టీ నాయకుల పైన ఇదే విధంగా మాట్లాడితే సొంత పార్టీ కార్యకర్తలే దాడికి సిద్ధపడ్డారని అన్నారు. ఎమ్మెల్సీ అద్దంకిదయాకర్ టీవీ నటుడని ఆయన టీవీల మీద స్టేజీల మీద తప్ప ఎక్కడ కనపడని అలాంటి వ్యక్తి అని అన్నారు.నిరంతరం దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ. హోం మంత్రి అమిత్ షా లను ఒక దేశ ప్రధాని అని గౌరవం లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్సీ అద్దంకిదయాకర్ చదువుకున్న చదువు ఇదే సంస్కారం నేర్పిందా అని అన్నారు. పాకిస్తాన్ ను ప్రేమించేటోనికి భారతదేశాన్ని అభివృద్ధి చేసే మోడీ అంటే కోపమే ఉంటుందని అన్నారు. పిచ్చి మాటలు మానుకొని వచ్చిన పదవితో ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

## సూర్యాపేట వార్త



## నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు.

.తిరుమలగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త.



నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి, నకిలీ విత్తనాల వల్ల మండలాలలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని నాగారం సిఐ రఘువీర్ రెడ్డి కోరారు, సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలి అన్నారు. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారం అలాంటి వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, శిదీ యాక్ట్ తప్పదు, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు.నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని ఆయన కోరారు. మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మేటట్లు అనుమానం కలిగితే పోలీసు వారికి లేదా వందకు డయల్ చేయాలని ఆయన సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులను పరామర్శించిన కిషోర్ కుమార్

నూతనకల్.... ఏప్రిల్ 18 ప్రభాత వార్త..



.. మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంపెల్లి రామ్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులుసు కనకయ్య కొనతం కృష్ణారెడ్డి లను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం పరామర్శించారు పరామర్శించిన వారిలో పులుసు లింగ మల్లయ్య బిక్కి బుచ్చయ్య గౌడ్ చూడి లింగారెడ్డి మందడి సోమిరెడ్డి బత్తుల విద్యాసాగర్ బత్తుల విజయ్ కుమార్ గురువయ్య యాదగిరి ఏకయ్య వెంకన్న శ్రీనాథ్ ఉప్పుల వీరు యాదవ్ కరుణాకర్ రెడ్డి యాదగిరి గణేష్ మహేష్ తదితరులు ఉన్నారు

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నాగారం ఏప్రిల్ 18 ప్రభాత వార్త..

వాన్తాగారం మండల లో విలేకరిగా పనిచేస్తున్న ఫణిగిరి గ్రామానికి చెందిన సంపతి నరసయ్య తండ్రి సంపతి వెంకటయ్య ఇటీవల మరణించగా శుక్రవారం దశదినకర్మ సందర్భంగా నాగారం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబాన్ని సందర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్ సభ్యులు నరేష్ రమేష్ అంజయ్య జాన్ ప్రసాద్ మహేష్ జోసెఫ్ మహేందర్ శ్రావణ్ తిరుపతి మహేష్ నాగమల్లు నవీన్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

*చౌటుప్పల్, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన ధాన్యంను విక్రయించుకుని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో తాళ్లసింగారం, గుండ్లబావి, అంకిరెడ్డిగూడెం, పంతంగి, చౌటుప్పల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు పంటలను విక్రయించుకుంటే మోసపోతారన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలన్న లక్ష్యంతో గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఎస్.లింగోటం గ్రామంలో నూతన సొసైటీ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికృష్ణ, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.సురేష్, ఎంఎఓ ముత్యాల నాగరాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ



ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, చీరిక సంజీవరెడ్డి, బాతరాజు సత్యం, ముద్దం సుమిత్ర సత్తయ్య, సుర్వి మల్లేశం, పబ్బు రాజుగౌడ్, బోయ దేవేందర్, గిర్కాటి నిరంజన్, దూడల భిక్షం, సింగిల్‌విండో డైరెక్టర్లు బాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు బోయ వెంకట్, ఢిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్, నాయకులు ఎండి.కరీం, అన్నుబాయి, ఢిల్లీ మాధవరెడ్డి, ఆర్గం వెంకట్‌రెడ్డి, కొత్త పర్వతాలు, చిరిక అంజిరెడ్డి, సుర్కంటి రాంరెడ్డి, జాల మల్లేశం, సుర్వి సత్తయ్య, సుర్కంటి వెంకట్‌రెడ్డి, గుత్త శ్రీధర్‌రెడ్డి, ఎఈఓలు వెన్నెల, ఉమామహేశ్వరి, కార్యదర్శి వై.రమేష్ తదితరులున్నారు.

# సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని రాస్తారోకో

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా కల్లుగీత కార్మికులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వీడీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,గౌడ మహిళలను శ్రీరామనవమి సందర్భంగా గుడి నుండి గెంటివేసి, గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఈత చెట్లను కాల్చివేసిన దుర్మార్గులను తక్షణమే అరెస్టు చేయాలని, వీడీసీ లను నిషేధించాలని శుక్రవారం సూర్యాపేట నేషనల్ హైవేపై రాస్తారోకో చేసి వీడీసీల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వీడీసీలు ముసుగులో రాజ్యాంగేతరశక్తులుగా వ్యవహరించడమే కాకుండా దళితులు బలహీన వర్గాలను సాంఘిక బహిష్కరణలకు గురి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచులు ఎంపీటీసీలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లాంటి ఉన్నత అధికారులు వీడీసీ అరాచకాల పట్ల ఉదాసీనంగా ఉంటున్నారని అన్నారు. కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారిపై వీడీసీలు తమ ఆధిపత్యాన్ని అంగీకరించి అణిగిమనిగి ఉండాలని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. తాము చెప్పినట్టు వినని వారిపై సాంఘిక బహిష్కరణకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల క్రితం ఈ సాంఘిక బహిష్కరణ జరిగి గీత కార్మికులు నానా ఇబ్బందులు పడుతుంటే జిల్లా ఎస్పీ కలెక్టర్ ఆ జిల్లాలోని ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఏప్రిల్ 6 న శ్రీరామనవమి సందర్భంగా పూజ కోసం గౌడ మహిళలు గుడికి వెళితే అవమానించి గుడి నుంచి గెంటి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తమ గోడు వినిపించుకుందామని వారు వెళితే సుమారు 150 ఈత చెట్లను తగలబెట్టారని వాటి ద్వారా ఉపాధి పొందుతున్న వారి పొట్టలు కొట్టారని అన్నారు. నిజామాబాద్



జిల్లాలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీల అరాచకాల్ని ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు చెక్ పెట్టాలని వీడీసీలను నిషేధించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు తక్షణమే ఆ గ్రామాన్ని సందర్శించి సాంఘిక బహిష్కరణ ఎత్తివేసి వీడీసీలను సమూలంగా నిషేధించాలని గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. అందుకు పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ గారు, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు, బీసీ కమిషన్ చొరవ చూపాలన్నారు. ఈనెల 25 న వేలాది మందితో చలో తాళ్ల రాంపూర్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెర్రిపోతుల కృష్ణ ,బట్టుపల్లి నాగ మల్లయ్య, బోడపట్ల జయమ్మ, సంఘం జిల్లా కమిటీ సభ్యులు నోముల వెంకన్న, కారంగుల సైదమ్మ, మండల నాయకులు పబ్బు జానయ్య, ఇటికాల చిరంజీవి, విజయ, తండు సైదులు, కొండ ఎంకన్న, పబ్బు నాగయ్య, వీరస్వామి, పనస వెంకన్న మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సెమినార్ జయప్రదం చేయండి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఈనెల 22వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో గల మమత బాంకెట్ హాలులో వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ విరుద్ధం అంశంపై జరుగు సెమినార్ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో సెమినార్ కు సంబంధించిన కరపత్రాలను ముస్లిం మైనారిటీలతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదించి ముస్లిం మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. సవరించిన చట్ట ప్రకారం మైనార్టీలకు వక్ఫ్ ఆస్తులపై ఎలాంటి హక్కులు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడం అంటే వారి హక్కులను హరించి వేయడమేనని అన్నారు. రాజ్యాంగంలో సమానత్వాన్ని, మత స్వేచ్ఛను సమాధి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. చట్ట ప్రకారం తమ ఆస్తులను వక్ఫ్ చేయాలంటే ఐదు సంవత్సరాలు ఇస్లాం ను ఆచరించాలని షరతు విధించడం సరికాదని అన్నారు. ఏ మత ధార్మిక సేవా కార్యక్రమాలకు లేని షరతులు ముస్లిం మతానికి,వక్ఫ్ బోర్డు కు పెట్టడం దుర్మార్గం అన్నారు. దేశంలో ఏదో ఒక పేరుతో ముస్లిం మైనారిటీలపై దాడులు చేయడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ, ముస్లిం మైనార్టీ,దళిత, ఆదివాసి వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ సెమినారు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సెమినార్కు ముస్లిం మైనార్టీలు,ప్రజాతంత్ర వాదులు,మేధావులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ముస్లిం మైనారిటీ నాయకులు ఫక్రుద్దీన్, మౌలానా అస్రార్ సొహెల్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, కోట గోపి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ షాకీరా హుస్సేనీ,కార్యదర్శి షేక్ జహంగీర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ జే నరసింహారావు దనియాకుల శ్రీకాంత్, సీపీఎం జిల్లా నాయకులు చినపంగి నరసయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్కినపల్లి వినయ్ ముస్లిం మైనారిటీలు రఫీ, ఇమామ్,రఫీయుద్దీన,ఇమ్రాన్, ముఫ్తీ అబ్రార్ సొహెల్,చాంద్ పాషా, బాసిత్ భాయ్,జలీల్ భాయ్,మౌలానా అబ్దుల్ రహీం,మలిక్,షఫీ,ముజాహర్ సుబాన,లతీఫ్,మునీర్,జునైద్ నాయబ్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.






# తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత ఆ కుటుంబ సభ్యులదే

## ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్

*చౌటుప్పల్, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*



కని పెంచిన తల్లిదండ్రుల సంరక్షణ, వారి పట్ల ప్రేమ, ఆప్యాయతలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత ఆ కుటుంబాలపై ఉంటుందని చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సినియర్ సిటిజన్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వయోధికుల పోణ, సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011లోని ముఖ్య అంశాలను పొందుపర్చుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం, మండల అధ్యక్ష, కార్యదర్శులు కానుగుల వెంకటయ్య, గోశిక లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి, ఎండి.ఖలీల్, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

*చౌటుప్పల్, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*



భారత ప్రధాని మోడీ, భారత జాతిని, బిజెపిని తీవ్రమైన పదజాలంతో దుర్భాషలాడిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెవైఎం నాయకులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా, ప్రధాని మోడీపై తీవ్ర పదజాలం వాడటం సరికాదన్నారు. వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి దయాకర్‌ను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు మునగాల రాజశేఖర్‌రెడ్డి, దిండు భాస్కర్, పబ్బు వంశీగౌడ్, చింతపలిల వినయ్‌రెడ్డి, వందుల శరత్, చెన్నగోని శివ, వరగంటి భాను, నాగరాజు, ఎల్మ వినయ్‌రెడ్డి, దూసరి శివసాయి తదితరులున్నారు.

# పట్టణ దేవాలయాల్లో బిజెపి స్వచ్ఛా భారత్

*చౌటుప్పల్, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్‌లోని శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయం, ముత్యాలమ్మ దేవాలయాల్లో బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గావ్ చల్ బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛా భారత్ కార్యాక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గావు చలో బస్తీ చలో ప్రొగ్రాం ఇంచార్జీ కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, ఊడుగు శ్రీశైలం, ఉప్పుగుల నాగరాజు, చెన్నగోని శివప్రసాద్, కంచర్ల నవీన్, కొత్త సాయి గణేష్, సన్నీ శ్యామల శ్యామ్ తదితరులున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూకృషి చేయాలి

## చెవిటి వెంకన్న యాదవ్... కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

తుంగతుర్తి, ఏప్రిల్ 18ప్రభాతవార్త.

, పార్టీరాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందనీ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి, దేవుని గుట్ట తండా గ్రామాల్లో జై బాపు..! జై భీమ్.. జై సంవిదాన్..అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ అధ్యక్షతన నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజలతో కలిసి రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించారు. అహింస, శాంతి సిద్ధాంతాలను పాటిస్తూ రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకై అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తిని గాంధీజీ ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు.గాంధీజీ ఐడియాలజీని ముందుకు తీసుకుపోవడానికి, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు.ప్రజా వ్యతిరేక ఉద్యమ స్వరాన్ని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. భాజపా ఎన్ని ప్రతీకార చర్యలకు దిగినా భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా సోనియా, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,రాజ్యాంగాన్ని పరిరక్షి ంచేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ



చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష ్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్ము జోహార్, కోరుకొప్పుల నరేష్,కొండ రాజు, పెద్దబోయిన అజయ్, బొంకూరి రంజిత్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్, చిరంజీవి,వెంపటి మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ నర్స య్య,జిల్లా నాయకులు కొండ వెంకన్న,కలకోట్ల మల్లేష్, మారగాని వెంకటయ్య, దేవరపు రమేష్, చెడే అంబేద్కర్, మూరగుండ్ల వీరయ్య, మంగళపల్లి నాగరాజు,బొంకూరీ నాగయ్య, బొంకురి రమేష్,సుమన్, ఫులుగుజ్జ నరసయ్య, సోమయ్య మాదరబోయిన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం

మోతె ...ఏప్రిల్ 18 ప్రభాత వార్త..

. విద్యుత్ తీగల కింద పెరిగిన చెట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియలో భాగంగా మండలంలో శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఏఈ శాంతి శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు.మండలము లోని రాఘవాపురం 11 కె.వి ఫీడర్స్, 11 కె.వి మోతే ఫీడర్,11 కె.వి రావిపాడు ఫీడర్, 11 కె.వి తుమ్మగూడెం ఫీడర్ కింద ఉన్న పరిసర ప్రాంతాలలో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఆమె తెలిపారు.

## గోపతండాలో ఐకెపి కేంద్రం ప్రారంభం

మోతె...ఏప్రిల్ 18 ప్రభాత వార్త.

.మండల పరిధిలోని గోల్ తండాలో శుక్రవారం ఐకెపి కేంద్రాన్ని సర్వారం సింగిల్ విండో చైర్మన్ ముప్పాని శ్రీధర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ప్రారంభించారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు శివ, తుమ్మెటి అశోక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీను,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కోమిటి ఆత్మకు శాంతి చేకూరాలి

మోతె ... ఏప్రిల్ 18 ప్రభాతవార్త.

. మండల పరిధిలోని గోల్ తండా మాజీ సర్పంచ్ గుగులోతు శంకర్ తల్లి గుగులోత్ కోమిటి ఆత్మకు శాంతి చేకూరాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గుగులోత్ కోమిటీ మృతి చెందగా శుక్రవారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మృతి బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఓదార్చారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, ఆరే లింగారెడ్డి, మిక్కిలినేని సతీష్ బాబు,శ్రీనివాస్ రెడ్డి, దేవుల, మల్సూర్, రవి నాయక్, గట్టోజి, కిషన్, సాజా, రవీందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని చారిత్రాత్మకమైన కాకతీయుల కాలం నాటి పిల్లలమర్రి శివాలయంలో శ్రీ సరస్వతి అమ్మవారికి శుక్రవారం మూల నక్షత్రం సందర్భంగా ఉదయం పంచామృతాలతో ఆలయ అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ అభిషేకం విశేషాలంకరణ చేశారు. అనంతరం మహిళా భక్తులచే కుంకుమ పూజ చేయించారు. ఈ కార్యక్రమంలో సంగ్యం మధు , ఉమాకాంత్ , అశోక్ , చింతలచెరువు పూర్ణయ్య , ఆలేటి సాంబయ్య, ఆలేటి నరసమ్మ , శ్రీలత , రజిత , అనిత , త్రివేణి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి గింజ ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

మద్దిరాల/ ఏప్రిల్ 18: ప్రభాత వార్త:



ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు మండల పరిధిలోని గోరెంట్ల, చౌవుళ్ళ తండా గ్రామాలలో శితిదిళీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కోనుగోలు కేంద్రము ప్రారంభించి వారు మాట్లాడుతూ రైతులు 17!! తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకుని కేంద్రాలకు తీసుకోనీవచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు సన్నబడ్డకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని నాణ్యమైన ధాన్యమును తీసుకొచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు ఈ కార్యక్రమంలోశితిదిళీ చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు, శితిదిళీ దినివీ సమ్మెటి వెంకన్న, శితిదిళీ డైరెక్టర్ మద్ది సంజీవ రెడ్డి, తాళ్లపల్లి సురేష్ గౌడ్ కంట్లము, సీతారామ్ నాయక్, అంగిరేకుల రామ్మూర్తి యాదవ్, ఛత్రు నాయక్, బండపల్లి సాగర్, పశువుల అశోక్ యాదవ్, బంటు బద్రి,మల్లయ్య, రమేష్, దామర్ల సోమయ్య,మరికంటి మైసయ్య,మరికంటి అశోక్ బండపల్లి మహేష్, బయ్య గణేష్, జటంగి గణేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

తిరుమలగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని మరియు మున్సిపాలిటీ పరిధిలోని ఉదయం 9 గంటలకు జనగాం రోడ్ లోని ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో భూభారతి పై అవగాహన కార్యక్రమం ప్రజలకు ఉంటుందని ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ అవగాహన సదస్సు కు హాజరవుత న్నారని ఆయన అన్నారు. మండలంలోని రైతులకు భూభారతి పై వివరిస్తారని ఆయన చెప్పారు ప్రజా ప్రతినిధులు మేధావులకు కావున అందరూ ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరుచున్నాము.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు.

తిరుమలగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీలో సి ఎస్ ఐ సెయింట్ మార్క్ చర్చ్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే పండుగను శుక్రవారం నాడు భక్తిశ్రద్ధలతో క్రిస్టియన్ సోదరులు ఘనంగా జరుపుకున్నారు స్థానిక పాస్టేట్ చైర్మన్, పాస్టర్ రెవరెండ్ డి పురుషోత్తం ప్రసంగిస్తూ ఏసుక్రీస్తు సిలువపై ఏడు మాటలు మాట్లాడి మరణించారని క్రైస్తవులు విశ్వసిస్తారు. మానవాళి సంక్షేమం కోసం ప్రేమ కరుణ క్షమాపణ లాంటి గొప్ప సద్గునని ఏసు బోధిస్తుంటారు అది నచ్చని అప్పటి రాజులు క్రీస్తును సిలువ చేస్తారు. ఆ రోజునే క్రైస్తవులు గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటారు. తెల్లని వస్త్రాలు ధరించి తమ పాపాలకు ఏసును క్షమాపణ అడుగుతారు ఇది జరిగిన మూడవ రోజు ఆయన మళ్లీ జన్మిస్తారనే నమ్మకంతో ఈస్టర్ జరుపుకుంటాము. ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గంట సాల్మన్, మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, కాటమల్ల మాణిక్యరావు, గంట సాలమోన్, దాసరి ప్రకాష్, జి సుమంత్, జాన్సన్, గంట సందీప్, పి ధనమ్మ, జి పుష్ప, బి ధనమ్మ, జి మేరీ, స్వీటీ, కే సుకన్య, ఎం అపరంజమ్మ, మరియు జయశీల, ఓస పుష్ప, శోభ, జయప్రద, తదితరులు పాల్గొన్నారు.

## దయా యాదవ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే.

తిరుమలగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త.

బీపీ మండల్ అవార్డు బీసీ రిజర్వేషన్ పితామహుడు బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వర్ మండల్ పేరున అవార్డు వచ్చిన సందర్భంగా దయా యాదవ్ ను బిఆర్ఎస్ పార్టీ యూత్ సూర్యాపేట జిల్లా నాయకులు నీ తిరుమలగిరి మండల కేంద్రంలోని



తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ సన్మానం చేసిఅభినందించారు కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లీ రఘునందన్ రెడ్డి,తిరుమలగిరి మండల మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దూపటి రవి, శోభన్ బాబు,బర్ల వెంకన్న,శంకర్,త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

తుంగతుర్తి. ఏప్రిల్ 18. ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా నీప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఏగ్రేడ్ ధాన్యానికి రూ.2320 బిగ్రేడ్ ధాన్యానికి రూ.2300 ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్నాలకు రూ.500ల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకాన్ని అమలు చేసి దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన మహిళలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## వెంకిర్యాల అభీష్ట సిద్ధి లింగేశ్వర స్వామి ధ్వజస్తంభం ప్రతిష్టాపపూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్

రెడ్డిబీబీనగర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:





యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ అభీష్ట సిద్ధి లింగేశ్వర స్వామి దేవాలయం లో శుక్రవారం ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండూరి ప్రసన్నలక్ష్మి ్ర రమేష్ గౌడ్ దంపతులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి ఇందిర, చెరుకు అచ్చయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ , మాజీ జడ్పిటిసి సందిగారి బస్వయ్య, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, దండెం ప్రభాకర్,సింగల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ రెడ్డి, నాయకుడు గండు బస్వయ్య, చెరుకు బాలరాజ్, రామకృష్ణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,సోమ శివ,కోలన్ నిఖిల్ రెడ్డి,కుమార్ యాదవ్,బాలకృష్ణ రెడ్డి, పాల భాస్కర్ గాయపాక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం చాలా గొప్పది

**వివిధ రకాల భూ సమస్యల పరిష్కారాలకు భూభారతి చట్టం చూపుతుంది**

**భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి**

**భూభారతి సభ్యులు భూమి సునీల్, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:-



భూభారతి చట్టం వంద సంవత్సరాల వరకు భూ సమస్యలు లేకుండా భూభారతి చట్టాన్ని పటిష్టంగా రూపొందించడం జరిగిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు, శుక్రవారం ఉదయం మున్సిపల్ కేంద్రంలోని వినోబా నగర్ డెవలప్మెంట్ సొసైటీ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్ట వ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి భూదాన భూముల పరిష్కారాల పై అవగాహన సదస్సు జరిగింది గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి భూభారతి కమిటీ సభ్యులు భూమి సునీల్ కుమార్ రైతు కమిషన్ సభ్యులు భవాని రెడ్డి గోపాల్ రెడ్డి జెడ్పిటిసి కడియం పరమేశ్వర్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ప్రొఫెసర్ తడక యాదగిరి గాంధీ గ్లోబల్ సాహితీ అధ్యక్షులు కే గోపాల్ జి సభ్యులు ఏలె బిక్షపతి తదితరులు పాల్గొని ప్రసంగించగా అనంతరం శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి పోచంపల్లి ప్రధాన కారణం కావడానికి వెదిరి రామచంద్రారెడ్డి భూదానం వల్ల ఆచార్య వినోబాభావే భూదానోద్యమ కర్త వల్ల నే ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు సన్న బియ్యం ఇందిరమ్మ ఇల్లు లాంటి పేదల సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లడంలో ఇందిరమ్మ ఆశయం వినోబాభావే లక్ష్యం ఒరిగి ఉన్నాయని ఆయన అన్నారు, అనంతరం భూభారతి రూపకర్త భూమి సునీల్ కుమార్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కార్ పేదల భూములకు భరోసానివ్వడానికే అత్యద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని భూభారతి రూపకల్పనలో కోదండ రెడ్డి పాత్ర అద్వితీయమైన దని ఆయన వివరించారు సాదా బైనామ మంచి ప్రతి సమస్యకు పరిష్కారం భూభారతి చూపిస్తుందని రైతుల గట్ల సమస్యలు వలము ఎక్కువ తక్కువ లాంటి సమస్యలకు వివిధ రకాల పరిష్కారాలు భూభారతి చూపెడుతుందని భూమి సునీల్ కుమార్ వివరించారు దేశంలో అత్యుత్తమమైన చట్టంగా ఇది కొనియాడ పడుతుందని ఆయన పేర్కొన్నారు అనంతరం రైతు కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కార్ రైతు సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తున్న విషయాన్ని ఎవరు మరువద్దని హామీ ఇచ్చినట్లుగానే భూభారతి చట్టము రైతుల సంక్షేమం దృశ్య నే ప్రవేశపెట్టడం జరిగిందని ధరణి సమస్యలు ప్రజల్లో ఒక రకమైన భయంతోలను గురిచేసిందని కోదండ రెడ్డి వివరించారు..

### -వినోబాభావే విగ్రహానికి నివాళులు..

భూదానోద్యమ దినోత్సవ సందర్భంగా భూదాన్ పోచంపల్లి లో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి భారతి సభ్యులు భూమి సునీల్ రైతు కమిషన్ సభ్యులు భవాని రెడ్డి రాంరెడ్డి గోపాల్ రెడ్డి గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి తదితరులు మొద టభూదానోద్యమం పితామహులు ఆచార్య వినోబాబావే ప్రథమ భూధాత వేదిరి రామచంద్రారెడ్డి ల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు


### వినోబా మందిరంలో శాంతి యజ్ఞం

భూదాన్ పోచంపల్లి లోని వినోబా మందిరంలో వినోబా నగర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భూదానోద్యమం 75 సంవత్సరాల పురస్కరించుకొని శాంతి యజ్ఞం ను నిర్వహించారు వినోబా మందిరం కమిటీ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి కమిటీ సభ్యులు ఏలే బిక్షపతి నరసింహ మురళి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ప్రొఫెసర్ తడక యాదగిరి కవి రచయిత కే.గోపాల్ జి తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట లో పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



అక్రమ రవాణా నిరోధించడం లో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు శుక్రవారం సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో, రద్దీ ప్రాంతాలు, ఫ్లై ఓవర్స్, ముఖ్యమైన వాణిజ్య సముదాయాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. ప్రయాణికులతో మాట్లాడి భద్రతా చర్యల పట్ల పట్టణ సీఐ వీర రాఘవులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలని కలుపుతూ ప్రధాన జాతీయ రహదారిపై రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేట పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించామని అన్నారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ ల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. శాంతిభద్రతల రక్షణలో ప్రజలు పోలీసులతో సహకరించాలి అని కోరారు. గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశామన్నారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పరదర్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొని బస్సులు, అనుమానిత వస్తువులు, ప్రయాణికుల బ్యాగులు తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సీఐ వీర రాఘవులు,ఎస్ఐ ఆంజనేయులు,ఆర్ ఎస్ఐ మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లిాలయ శంకుస్థాపన

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 18



పట్టణ కేంద్రానికి చెందిన గురిజ అశోక్ స్వామి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం వేదమంత్రోచ్ఛరణల మధ్య స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.చెర్వుగట్టు ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయ శంకుస్థాపన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, బండ సాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, దూదిమెట్ల స్రవంతి వెంకన్న, రేగట్టె నర్సిరెడ్డి,రాధారపు భిక్షపతి విజయలక్ష్మి,,వడ్డెగోని నర్సింహ్మా, సిలివేరు గిరి, గడ్డం పశుపతి, పుల్లెంల అచ్చారు,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుళ్ళ సంపత్, మాజి సర్పంచ్ రాజు,సిద్దగోని స్వామి గౌడ్, వేముల నర్సింహ్మా, మట్టిపల్లి శ్రీను,మేడబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 18

యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలని, కేవలం ఉద్యోగాపైనే కాకుండా స్వశక్తితో నాణ్యమైన పేవలను అందిస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు నార్కట్‌పల్లి మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి.శుక్రవారం 2నార్కట్ పల్లిలో గ్రామ పంచాయతీ ఎదురుగా మాండ్ర గ్రామానికి చెందిన ప్రజ్ఞాపురం యాదయ్య లక్ష్మమ్మల కుమారుడు ప్రజ్ఞాపురం లింగస్వామి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామలింగేశ్వర హెర్ కట్టింగ్ షాపును ఆయన ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాండ్ర మాజీ సర్పంచ్ దొండ సౌమ్య రమేష్ ,అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు, మాజీ ఉప సర్పంచ్ తరాల శ్రీశైలం, సిరిపురం భార్గవ రాము, గుండు రమేష్, బండ శంకరెడ్డి, పంగ రాములు, నవీన్, అశోక్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.